 

14

## మర్రిచెట్టు సాక్షిగా.. అమర పోరాటం

■ తెల్లదొరల గుండెల్లో నిద్రపోయిన ఆదివాసీ పులి 'రాంజీ గోండు' ■ నేడు రాంజీ గోండు 166వ వర్ధంతి..
■ వెయ్యి ఉరుల మర్రి చెట్టు సాక్షిగా రగిలిన విప్లవ జ్వాల


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం । 9 ఏప్రిల్ 2026 । ■ 15 పేజీలు


# అడవి తల్లి ఒడి నుంచి.. ఆకాశపు అంచులకు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ ముఖద్వారం, గిరిజన హృదయస్పందన ఆదిలాబాద్ జిల్లా చరిత్రాత్మక మలుపునకు సిద్ధమైంది. జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన విమానాశ్రయ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు ఆదిలాబాద్‌కు తీపి కబురు అందించారు. కేవలం పౌర విమానయానమే కాకుండా, వ్యూహాత్మక రక్షణ అవసరాలను సైతం తీర్చేలా 'మెగా ఎయిర్‌పోర్ట్' నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఈ నెల 17వ తేదీన ఉన్నత స్థాయి అధికారుల బృందం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించనుండటంతో జిల్లాలో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది.




11

■ ఆదిలాబాద్‌కు 'రెక్కలు'
■ రాబోతోంది మెగా ఎయిర్‌పోర్టు
■ ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు వడివడిగా అడుగులు
■ ఆదివాసీ గిరిజన గడ్డపై నవయుగ విప్లవం
■ అడవి బిడ్డల గడ్డపై విమానాల హోరు
■ రక్షణ, పౌర అవసరాల కోసం భారీ విమానాశ్రయం
■ ఉమ్మడి జిల్లా దశ మార్చనున్న కేంద్రం నిర్ణయం
■ 17న ఆదిలాబాద్‌లో పర్యటించనున్న ప్రత్యేక అధికారుల బృందం సభ్యులు
■ వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి

## వైద్య సేవల్లో అలసత్వం వద్దు



14

■ అధికారులకు నిర్మల్ కలెక్టర్ అభిలాష వార్నింగ్
■ జిల్లా ఆసుపత్రి, బస్తీ దవాఖానాల్లో తనిఖీ
■ ఫైర్ సేఫ్టీ, ఐసీయూ విభాగాలపై ఆరా
■ సేవా దృక్పథంతో చికిత్స అందించాలి

## మహిళా రక్షణలో ఆదిలాబాద్ 'షీ టీం'



2

■ అతివలకు అండగా, ఆకతాయిలకు సింహస్వప్నంగా
■ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం కైవసం

## కాలం చెల్లిన మందులతో ప్రాణాలతో చెలగాటం

ప్రభాత సమాచారం, మంచిర్యాల ప్రతినిధి

ఎక్స్‌పరీడేట్ మందులతో చికిత్స చేసి నవజాత శిశువు ప్రాణాలతో చెలగాటం ఆడిన ఘటన మంచిర్యాల జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. వారం రోజుల క్రితం పుట్టిన ఓ నవజాత శిశువు ఆరోగ్యం బాగోలేక స్థానిక బెల్లంపల్లి చౌరస్తాలోని ఓ పిల్లల దవాఖానకు తీసుకొచ్చారు. గడిచిన 7రోజులుగా చికిత్స అందిస్తూ రోజు రూ.15 వేల చొప్పున రూ.1.05 లక్షలు ఇప్పటికే వసూలు చేశారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి శిశువుకు వైద్యులు రాసిన మెడిసిన్‌ను చూసిన కుటుంబ సభ్యులు ఎక్స్‌పరీ అయిపోయిన మెడిసిన్‌ను నవజాత శిశువుకు ఇచ్చేందుకు తీసుకొచ్చారని డాక్టర్‌ను ప్రశ్నించారు. ఏ మందులు ఇవ్వాలో మాకు తెలుసునని, ఎక్స్‌పరీ అయ్యాక కూడా ఈ మందులు ఇవ్వొచ్చంటూ దబాయించారని బాధిత శిశువు బంధువులు వాపోయారు.

■ మంచిర్యాల జిల్లాలో దారుణం
■ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం నిర్వాకం
■ ఏడు రోజుల పసిబిడ్డకు ఎక్స్‌పైరీ డేట్ ముగిసిన ఔషధాలతో చికిత్స
■ చికిత్స పేరుతో రూ.1.05 వసూలు చేసి, చివరికి కాలం చెల్లిన మందులిస్తూ పట్టుబడ్డ వైనం
■ ప్రశ్నిస్తే దబాయించిన వైద్యుడు
■ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత, పోలీసులకు ఫిర్యాదు




13

## రైల్వే పనుల్లో నెత్తురోడిన పెద్దవాగు

13

■ అధికారుల పర్యవేక్షణ లోపమే శాపమా?
■ కాగజ్‌నగర్ మూడో లైన్ పనుల్లో జారిపడ్డ గాడర్లు
■ తప్పిన ప్రమాదం ■ ఐదుగురు కార్మికులకు గాయాలు
■ 2 గంటలు గాడర్ల మధ్య ఇరుక్కుపోయిన కార్మికుడు

 

కాజీపేట వరకు రైల్వే మూడో లైన్ పనుల్లో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగుపై చేపడుతున్న నూతన బ్రిడ్జి వద్ద బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. రైల్వే అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాక్స్ బ్రిడ్జిని ఏర్పాటు చేసే క్రమంలో గాడర్లు జరిగి పశ్చిమబెంగాల్‌కు చెందిన రవితో పాటు రాజీవ్, అనుజ్, కన్నయ్య, ముస్తాఫా గాయపడ్డారు.




## అతివలకు అండగా, ఆకతాయిలకు
# సింహస్వప్నంగా 'ఆదిలాబాద్ షీ టీం'





- మహిళా రక్షణలో ఆదిలాబాద్ 'షీ టీం' భేష్
- రాష్ట్రస్థాయిలో రెండో స్థానం కైవసం
- మహిళల రక్షణలో సరికొత్త రికార్డు
- ఆదిలాబాద్ మహిళలకు షీ టీం ఒక ధైర్యం..
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

అతివలకు అండగా.. ఆకతాయిలకు సింహస్వప్నంగా ఆదిలాబాద్ జిల్లా 'షీ టీం' బృందం అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. మహిళలు, విద్యార్థినులు మరియు చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న ఈ బృందం, తాజాగా విడుదలైన రాష్ట్రస్థాయి నివేదికలో తమ సత్తా చాటింది. ఏప్రిల్ నెల పనితీరు ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ షీటీం ద్వితీయ స్థానాన్ని దక్కించుకోగా.. క్లస్టర్-౩ పరిధిలోని 10 జిల్లాల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది.

**ఆకతాయిల ఆటకట్టిస్తూ.. బాధితులకు భరోసా ఇస్తూ..**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేతృత్వంలో షీటీం బృందం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. గత నెలలో షీ టీం చేపట్టిన కొన్ని ముఖ్యమైన చర్యలు ఇలా ఉన్నాయి.. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలల వద్ద వేధింపులకు పాల్పడుతున్న 52 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు 9 ఎఫ్ఐఆర్‌లు, 40 ఈ-పెట్టి కేసులు నమోదు చేశారు. బాల్య వివాహాలకు చెక్: షీ టీం సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించి పదుల సంఖ్యలో బాల్య వివాహాలను అడ్డుకుని, ఎందరో బాలికల భవిష్యత్తును కాపాడారు.

**గ్రామ గ్రామాన అవగాహన జల్లు...**

కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, నేరాల నియంత్రణే లక్ష్యంగా షీ టీం ముందుకు సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా 49 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 39 గ్రామాలను సందర్శించారు. విద్యార్థినులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్', పోక్సో చట్టాలు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై విస్తృత అవగాహన కల్పించారు. పట్టుబడిన ఆకతాయిలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు.

**మీ వెంటే మేమున్నాం: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్...**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, షీ టీం సభ్యులైన ఏఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ వంటి మెట్రో నగరాలతో పోటీపడుతూ జిల్లా పోలీసులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా డయల్ 100 లేదా షీ టీం ప్రత్యేక నంబర్ 8712659953కు ఫిర్యాదు చేయాలని, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం తొమ్మిది గుడిసెల పల్లెకు చెందిన పలువురు నాయకులు నిర్మల్ జిల్లా అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం అల్లం రవి ప్యాక్స్ మాజీ చైర్మన్, అల్లం వెంకటరాజం మాజీ సర్పంచ్ అండ్ ఎంపీటీసీ , కానగంటి రాజన్న , కోడి. ప్రభాకర్ పెరిక సంఘం జన్నారం మండల అధ్యక్షులు కానుగంటి శివలింగు నేతృత్వంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పార్టీ కండువా కప్పి కొత్తగా చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో , మామిడి శెట్టి విలాస్,ఉప సర్పంచ్, మామిడి శెట్టి మౌనిక, వార్డు సభ్యులు, మగ్గడి సురవ్వ .వార్డు సభ్యులు, కోడి పుష్పలత-ఏషు వార్డు సభ్యులు, రడపక నరేష్ .వార్డు సభ్యులు, తీగుట్ల లింగన్న, మగ్గిడి రమేష్, పంచేర్పుల మహేష్, పంచేర్పుల రాజేష్, పంచేర్పుల రవి, కొట్టే తిరుపతి, తోకల రాజన్న, మామిడిశెట్టి



పుల్లయ్య, సబ్బు నర్సయ్య, ముత్తె రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన కార్యకర్తలు ఎమ్మెల్యేను సన్మానించారు .మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి పార్టీలో చేరామని, మా బాధ్యతగా ప్రజల అభివృద్ధి కి భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.



## చిన్నారుల పెద్ద మనస్సు

**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు తమ సేవాభావాన్ని చాటుతూ ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడు వేనవంక రిషికేశ్వర్ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించేందుకు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం రూ 2000/- రూపాయలను సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. మందమర్రికి చెందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు నారాయణ కుమారుడు రిషికేశ్వర్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనిఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని వైద్యానికి భారీ మొత్తంలో ఖర్చు అవసరమవుతున్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు తమ వంతు సహాయం అందించడం అభినందనీయమైన విషయం.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**జైనూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండలం గౌరీ కోలాం గూడా గ్రామపంచాయతీ పరిధిలోని గౌరీ గ్రామంలో తీవ్ర నీటి సమస్య తలెత్తిందని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కొమురం భీ ఆసిఫాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి ఆత్రం సుగుణక్క దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సుగుణక్క గ్రామంలో బోరు బావి తవ్వించారు. నీరు పుష్కలంగా పడగా గ్రామస్తులు సుగుణక్కకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి తాను తన వంతు కృషి చేస్తానని సుగుణక్క తెలిపారు.



# సరైన ఆహారం..సంపూర్ణ ఆరోగ్యం





- ఆదిలాబాద్‌లో ఘనంగా 'ఫుడ్ సేఫ్టీ వాకథాన్'
- జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్
- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని పిలుపు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరూ నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని సూచించారు. ప్రస్తుత తరుణంలో తీసుకునే ఆహారంలో రసాయనాల వాడకల ఎక్కువైందని, వాడకల వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన రోజంతా ఉత్సహంగా ఉంటారని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆహారం, నిద్ర సరైన సమయానికి తీసుకోవాలన్నారు. సరైన ఆహారం తీసుకుందాం-ఆరోగ్యంగా ఉందాం" అనే నినాదంతో ప్రజలు తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అనంతరం పలువురికి ఫుడ్ లైసెన్స్ లను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి ప్రత్యూష, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ నాయక్, వైద్యులు దీపక్ పుష్కర్, నరేందర్, ఇతర అధికారులు, అంగన్వాడీలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## రోగులతో మర్యాదగా ఉండండి

# స్నేహపూర్వక చికిత్స అందించండి

- వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు
- గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు మెరుగైన వైద్యం
- మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ, చెన్నూర్‌లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు
- మంచిర్యాలలో 'సురక్షిత మాతృత్వ దినోత్సవం'
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన ప్రసవాల సంఖ్య

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణంలో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.






## విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్‌ల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ నాయకులు ఆయిళ్ల సత్యనారాయణ, శ్రీకాంత్, పవన్ డిమాండ్ చేశారు. విద్యుత్‌సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టారు. పాత మంచిర్యాలలోని 132కేవీ సబ్ స్టేషన్ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. విద్యుత్ సంస్థలో ఆర్టిజన్‌లుగా పనిచేస్తున్నవారి విద్యార్హతలను బట్టి వారికి కన్వెర్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వారికి ప్రత్యేక పీఆర్‌సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కన్వెర్షన్ ఇవ్వాలని, ఏపీఎస్‌ఈవీ రూల్స్ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్‌లుగా విభజించారని, దీని వల్ల ఆర్టిజన్‌లు చాలా వరకు నష్టపోతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెలో పాల్గొంటామన్నారు. మంచిర్యాల, లక్షెట్టిపేట, మందమర్రి, చెన్నూరు, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, చెన్నూరు సబ్‌స్టేషన్ల ఆర్టిజన్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించాలి

**కెరమెరి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**



ఉపాధి హామీ కూలీలకు వంద రోజుల పని కల్పించానలి డీఆర్‌డీవో దత్తారావు అన్నారు. గోయగాం గ్రామ పంచాయతీ పరిధిలోని భీమన్‌గొంది గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడ్లడుతూ జాబ్ కార్డుదారులందరికి వంద రోజుల పని కల్పించానల్నారు. పని నిర్దేశిత కొలతల ప్రకారం చేసి ప్రతి రోజు రూ.307 వేతనం పొందాలని ఆదేశించారు. పని జరుగుతున్న రోజులలో తప్పకుండా పనికి వెళ్లాలని సూచించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగినట్లయితే స్థానిక ఉపాధి హామీ సిబ్బందికి తెలుపాలని సూచించారు. ఎంపీడీవో సాయిరాంగౌడ్, ఏపీవో మల్లయ్య, కార్యదర్శి మురళీ, సర్పంచ్ ఆనంద్‌రావు పాల్గొన్నారు.

## గర్భిణులకు పోషకాహారం అందజేయాలి



**ఆసిఫాబాద్ (జైనూర్), ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందజేయాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల అంగన్ వాడీలకు సర్పంచ్ కొడప ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మోబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన చిన్నారులకు తొలిముద్ద కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. పిల్లలతో పాటు గర్భిణులకు పోషకాలం అందించాల్సిన బాధ్యత ఐసీడీఎస్ సిబ్బందిపై ఉందన్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలు రోజు వారీగా మోబైల్ ఫోన్లలో నమోదు చేయాలని సూచించారు. 140 మంది అంగన్ వాడీ టీచర్లకు మోబైల్ ఫోన్లు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ పారదర్శకత కోసం ప్రభుత్వం అంగన్ వాడీ టీచర్లకు టీచర్లకు అందజేస్తున్న మోబైల్ ఫోన్లు సద్వినియోగం చేసి పకడ్బందీగా కేంద్రాల నిర్వాహణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో ఇందిరా, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, ఐసీడీఎస్ సూపరవ్ వైజర్లు సోంబాయి,లింగమ్మ, సృజన సిబ్బంది చందు, గోవింద్, జాలీంషా పాల్గొన్నారు.




## మెరుగైన సేవలు అందించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కెహరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబోద్‌కుమార్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి నుంచి ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి 50 పడకల నుంచి 330 పడకలకు ఆసుపత్రి సామర్థ్యాన్ని పెంపొందించామని అన్నారు. తదనగుణంగా సిబ్బంది నియమకం, వైద్య పరికరాలను సమకూర్చనున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య నిపుణులను నియమించి వైద్య సేవలు అందించాలని చెప్పారు. తద్వారా ఆసుపత్రికి వచ్చే ప్రజల సంఖ్య పెరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆసుపత్రికి వచ్చే నిధులతో అత్యవసర ముందులు, ఆక్సిజన్, ఇతర పరికాలు కొనుగోలు వినియోగించనున్నామని చెప్పారు. ఇరత అవసరాలకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలోని ప్రాంతాన్ని ప్రైవేట్ మెడికల్ షాప్, జీరాక్స్, క్యాంటీన్, ఇతరత్రా ఏర్పాటు చేసుకునేందుకు నిబంధనల ప్రకారం అనుమతించాలని అన్నారు. తద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ఆసుపత్రికి అవసరమైన మార్చురీ వ్యాన్, అంబులెన్స్ కోసం ఆసుపత్రినలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నందున అవసపరమైన ఆపరేషన్ థియేటర్, పరికరాలు, సిబ్బంది నియామకానికి ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు కమిటీ సభ్యులు ఆమోదించారని తెలిపారు. సమావేశంలో వైద్యాధికారులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా సమస్యల పరిష్కారం

### మంచిర్యాల జిల్లా మేయర్ ధర్ని మధుకర్

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. మంచిర్యాల కార్పొరేషన్‌లోని 34వ డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం నస్పూర్ కాలనీలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. డివిజన్‌లోని ప్రజలు వివిధ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల నివాసాల సమీపంలో విచ్చలవిడిగా చెత్తను వేయవద్దని సూచించారు. సింగరేణి పారిశుధ్య సిబ్బంది డివిజన్‌లోకి వచ్చినప్పుడు చెత్త బండిలో చెత్తను వేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, కార్పొరేటర్లు ఎంబడి కుమారస్వామి, ఇరగదిండ్ల రవి, కర్రె శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, సింగరేణి అధికారులు, సివిల్ అధికారులు పాల్గొన్నారు.





## డివిజనల్ సబ్ ట్రెజరీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డీటీ

**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయం భైంసాలో రెంట్ బిల్డింగ్ మార్కెట్ కమిటీ నుండి రెంట్ ఫ్రీ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ భవనానికి బుధవారం మార్చబడింది. ఈ నూతనంగా మారిన డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని డీటీఓ సరోజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ధాత్రిక రమేష్, ట్రెజరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జయరాం గురు, భైంసా ఏటీవో గంగాధరయ్య, ఎస్టీవో మహ్మద్ నాజీం, ఎస్టీవోలు శ్యాంసుందర్, రవిచంద్ర, సీనియర్ అకౌంటెంట్లు శ్రీధర్, మనోహర్, తోట సుజన్, ఫహీం, విజయ్, శశి, లక్ష్మణ్, హుస్సేనీ, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం



**నేరడిగొండ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వడూర్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట దగ్ధమైంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వడూర్ గ్రామానికి చెందిన రైతు కడారి రాములు తనకు చెందిన ఎకరన్నర భూమిలో మొక్కజొన్న పంట సాగు చేశాడు. తన చేనులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి, మొక్కజొన్న పంటలోకి వ్యాపించాయి. ఘటనలో సుమారు 15 క్వింటాళ్ల మొక్కజొన్న కాలిపోయింది. రూ.40 వేల నష్టం వాటిల్లిందని, కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో కాలిపోవడం బాధాకరమని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## మహిళను కాపాడిన పోలీసులు

**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

బాసర మండల కేంద్రంలో గోదావరి బ్రిడ్జి పై దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓ మహిళా ప్రాణాలను నారి శక్తి పోలీసులు బుధవారం కాపాడారు. నిజాంబాద్ జిల్లా చెందిన ఓ మహిళ భర్తతో గొడవపడి బాసరకు వచ్చింది. గోదావరి వద్ద బస్సు దిగి విడిచి పైకి ఒంటరిగా వెళ్తున్న మహిళను అక్కడ విధులు నిర్వహిస్తున్న నారిశక్తి పోలీసులు అనుసరించారు. ఆమెను పట్టుకొని విచారించగా తను ఆత్మహత్య చేసుకుంటారని చెప్పగా కౌన్సిలింగ్ ఇచ్చి పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్టు బాసర పోలీసులు తెలిపారు.



# జాతీయ రహదారిపై సోలార్ వెలుగులతో భద్రతకు భరోసా

- జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు
- వాహనాల వేగం గుర్తించేందుకు కెమెరాల ఏర్పాటు
- హైదరాబాద్ టూ నాగ్‌పూర్ వరకు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్



**ఉట్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవతో ప్రమాదాలు జరి గే స్థలంలో సోలార్ విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేశారు. నిత్యం రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని కలెక్టర్ రాజర్శి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ గుర్తించారు. దీంతో ప్రమాదాలను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా అధికారులు ముందు చూపుతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే గుడిహత్నూర్ నుండి సీతాగొంది, మేకలగండి ప్రాంతంలో రాత్రి వేళలో విద్యుత్ వెలుగులు విరజల్లే విధంగా సోలార్ విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేశారు. సోలార్ విద్యుత్ వెలుగులో రాత్రి సమయంలో సైతం రెండు కిలోమీటర్ల దూరం నుండి ప్రయాణించే వాహనాల వేగాన్ని, ప్రమాదాలను పసిగట్టే విధంగా సీతాగొంది గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశా రు. జిల్లా ఉన్నత అధికారులు నిర్ణయం తీసుకొని సోలార్ విద్యుత్ వెలుగులు, సీసీ కెమెరా లు ఏర్పాటు చేయడంతో జాతీయ రహదారిపై ప్రయాణం చేసే వాహన చోదకులతో పాటు నిత్యం ప్రయాణం చేసే ప్రయాణం ప్రయాణికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐతే జిల్లాలోని జాతీయ రహదారి పై జరిగే తరుచు ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి, అక్కడ సైతం సోలార్ విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## 21న మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక ఈనెల 21న మంగళవారం ఎన్నుకోవడం జరుగుతుందని జిల్లా హడ్ హాక్ కమిటీ సభ్యులు గాజుల జక్కయ్య,గడ్డల శంకర్ లు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 21న జరిగే జిల్లా కమిటీ ఎన్నికకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి మున్నూరు కాపులు హాజరు కావాలని అన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదరికి పోటీలో ఉన్నవారు ఉదయం వచ్చి పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. మున్నూరు కాపులు ఐక్యమత్యతో ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమశేఖర్, సిర్పూర్ నియోజకవర్గం అధ్యక్షులు సుంకరి తిరుపతి, నాయకులు వెంకటేశ్వర్లు, తిరుపతి, మధుకర్, సురేష్, వెంకన్న, సదాశివ్, పోషన్న, ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## పీఏడీపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

### డాక్టర్ శ్రీకాంత్ రాజు

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పీఏడీ)పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) సమస్య వేగంగా పెరుగుతోందని వెల్లడించారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం ముఖ్యమని వివరించారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ పాలకుర్తి పాల్గొన్నారు.

## నోటీసులు పట్టించుకోని దుకాణదారులకు భారీ షాక్

- పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జేసీబీలతో కూల్చివేతలు
- సర్పంచ్ జాదవ్ అనిత, ఈఓ శంకర్ ఆధ్వర్యంలో..
- నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో పంచాయతీ సిబ్బంది రంగంలోకి..
- పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్

**ఉట్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ పట్టణంలో దుకాణాల ముందు డ్రైనేజీల పై నిర్మించిన అక్రమ నిర్మాణాలను పంచాయతీ సర్పంచ్ జాదవ్ అనిత శ్రీనివాస్, ఈఓ శంకర్ ఆధ్వర్యంలో తొలగించారు. పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీల పై ఏర్పాటు చేసిన అక్రమ షెడ్డులు, బోర్డులను పంచాయతీ సిబ్బంది జేసీబీలతో తొలగించారు. కొన్ని రోజులుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల ముందు డ్రైనేజీల పైఉన్న అక్రమ షెడ్డులు, బోర్డులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని దుకాణదారులకు నోటీసులు జారీ చేసి ప్రచారం నిర్వహించినట్లు సర్పంచ్ అనిత తెలిపారు. కొందరు నోటీసులను పట్టించుకోకపోవ డంతో పంచాయతీ సిబ్బంది జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ అనిత మాట్లాడుతూ, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలు, దుకాణాల బోర్డులు, వస్తువులు ఉంచడం వల్ల వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయన్నారు. పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు.



# ఆకలి తీర్చడమే పరమావధి

## జనహిత సేవా సమితి స్ఫూర్తిదాయక యజ్ఞం



- ఘనంగా జనహిత అన్నపూర్ణ 5వ వార్షికోత్సవం
- 400వ సారి నిర్విరామంగా అన్నదాన వితరణ
- మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతి చేతుల మీదుగా వేడుకలు
- రూ.27 లక్షల వ్యయం.. వేలమందికి ఆకలి శాంతి
- అండగా నిలుస్తున్న దాతలకు అభినందనలు..

**బెల్లంపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ 5 వ వార్షికోత్సవం సందర్భంగా జనహిత అన్నపూర్ణ 400 వ సారి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచెందర్, టిపిసిసి జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ గారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఐదు సంవత్సరాలుగా నిరుపేదలు బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ మరియు 9 సంవత్సరాలుగా బెల్లంపల్లి పట్టణంలో రక్తదాన శిబిరాలు, నేత్ర,అవయవ దాన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనహిత సభ్యులని దాతల ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచెందర్ కారుకూరి రాంచెందర్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం, నిత్య జనగణమన కార్యక్రమం, రక్తదాన శిబిరాలు, ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు అభినందనీయం అని వారు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సేవా కార్యక్రమాలకి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి గారు మాట్లాడుతూ జనహిత సేవా సమితి సభ్యులు నిర్విరామంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా నిర్వహిస్తున్నామని వివిధ ప్రాంతాల నుండి బెల్లంపల్లికి వచ్చే ప్రజల ఆకలి తీర్చడం సంతోషకరమని జనహిత అన్నపూర్ణ 5 వ వార్షికోత్సవం సందర్భంగా 400వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇప్పటి వరకు అన్నదాతలు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో 400 సార్లు సుమారు 27 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని వేల మంది ఆకలి తీర్చడం సంతోషమని అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, అన్నదాతలు, జనహిత సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న మీడియా మిత్రులకి కృతజ్ఞతలు తెలియజేస్తూ బెల్లంపల్లి ప్రజా ప్రతినిధులు అధికారులు జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం నిర్వాహణ జనహిత సేవా కార్యక్రమాల నిర్వాహణ కొరకు స్థలం కేటాయింపు శాశ్వత కేంద్రం నిర్మాణం కొరకు కృషి చేయాలని మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిత్య జనగణమన కార్యక్రమంలో భాద్యత వహిస్తున్న షఫీ, కొయ్యడ శంకర్ గౌడ్‌లని జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మరియు జనహిత అన్నపూర్ణ వంట మాస్టర్ నిచ్చకోల గురుస్వామిలని మెమొంటో అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సింగ్, నాయకులు గెల్లి రమాకాంత్, అమ్మ ఒడి హనుమాండ్ల మధుకర్, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, జనహిత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణ

# పనులను పరిశీలించిన సీపీ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులు పూర్త ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో,సీపీ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ భాస్కర్ రావు ఉన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం




**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు. బుధవారం బైంసా క్యాంపు కార్యాలయంలో ఆమె గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 13 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి ఫిర్యాదులపై స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. కుటుంబ సమస్యలపై కౌన్సిలింగ్ నిర్వహించారు.

# మత్తులో వాహనం.. జైలు పాలు ప్రాణం

- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష విధించిన కోర్టు
- మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

క్షణికానందం కోసం మద్యం తాగి వాహనం నడిపితే అది ప్రాణాలకే కాదు, పరువుకు కూడా ప్రమాదమని ఆదిలాబాద్ కోర్టు తీర్పు మరోసారి నిరూపించింది. రహదారి భద్రతను విస్మరించి, నిబంధనలు ఉల్లంఘించిన ముగ్గురు వ్యక్తులకు స్థానిక ప్రిన్సిపల్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి భుక్యా హుస్సేన్ జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై నేరం నిరూపణ కావడంతో న్యాయమూర్తి కఠినంగా స్పందించారు. హర్ష సాయి తేజ నేరం తీవ్రతను బట్టి 3 రోజుల జైలు శిక్ష. ఎర్రోజివర్ అశోక్ 2 రోజుల జైలు శిక్ష. కేంద్ర వెంకటి: 2 రోజుల జైలు శిక్ష. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనం నడపడం అంటే మిమ్మల్ని మీరు ప్రమాదంలోకి నెట్టుకోవడమే కాకుండా, ఎదుటివారి ప్రాణాలను కూడా బలి తీసుకోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. "మీరు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని కోరుకునే కుటుంబ సభ్యులను ఒక్కసారి తలచుకోండి. రహదారి నిబంధనలు పాటించడం బాధ్యతగా భావించండి" అని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో ఇటీవల చాలా మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడ్డారని, అదే విధంగా అతివేగంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల భారినపడుతున్నారని అన్నారు. ప్రతీత ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# కష్టపడి పని చేస్తేనే శాఖకు గుర్తింపు

**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

షెడ్యూల్ కులాల పేద విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అభిక్షేత్ర స్థాయిలో వెళ్లేలా అధికారులు కష్టపడి పని చేయాలని అడిషనల్ డైరెక్టర్ శ్రీ శ్రీధర్ అన్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాలో అమలవుతున్న పథకాలు ఉపకార వేతనాలు సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అంశాలపై సమీక్షించి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఆయనకు జిల్లా అధికారి దయానంద్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు లత, శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ మాణిక్ రావు తదితరులు ఉన్నారు.

# భూ దాతలకు సన్మానం

**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

కుంటాల మండలం వెంకూర్ గ్రామ పంచాయతీ భవనం కొరకు భూమి విరాళంగా ఇచ్చిన దాతలకు సన్మానం చేశారు. దాతలు టీకాకి పటేల్, భోజారం పటేల్, భోజబాయి, సం తోష్ పటేల్‌లకు కాంగ్రెస్ నాయకులు నాళం శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాజీరావు సర్పంచ్ వెంకుర్, దిగంబర్ మాజీ సర్పంచ్, హైమద్ పాషా, డీసీసీ జనరల్ సెక్రటరీ తాటి మహేష్, సబ్బిడి రాకేష్, సాగర్‌రావు, మాజీ సర్పంచ్ మధు, మాజీ ఎంపీటీసీ అనిల్, సబ్బిడి గజేంద్ర, సాయిబాబా, రాధాకృష్ణ, మనోహర్, గోవింద్ రావు, మారుతి పటేల్, నాళం మేడమ్ మోహ న్, నాళం రాజేశ్వర్, సాగర్, విశాల్, లక్ష్మణ్, తాటి మహిపాల్ పాల్గొన్నారు.




# తనిఖీ చేపట్టి.. సిబ్బందిని అప్రమత్తం చేసి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత సుడిగాలి పర్యటన



**బెజ్జూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలో బుధవారం కలెక్టర్ కె హరిత సుడిగాలి పర్యటన చేశారు. పలుకార్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు తనిఖీ చేసి పలు సూచనలు ఇస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ముందుగా మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి రోగలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, ఇతర సిబ్బంది సమయ పాలన పాటిస్తున్నారా, రోగులకు సరైన వైద్య సేవలు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో సరిపడా మందుల నిలువ ఉన్నాయా, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి అంటూ అడిగారు. అనంతరం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, గుడ్లు పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి రైతుల భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏపీఎం మోహన్, ఏపీవో రాజన్న, సర్పంచ్ సరోజ, ఉప సర్పంచ్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.




### మాతృత్వానికి భరోసా

# మాతాశిశు మరణాలకు చరమగీతం

- ఆదిలాబాద్‌లో ఘనంగా 'సేఫ్ మదర్‌హుడ్ డే
- గర్భిణుల సంరక్షణపై క్షేత్రస్థాయి సిబ్బందికి వర్క్‌షాప్
- ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలే సురక్షితం
- వైద్య నిపుణుల సూచన

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమంలోభాగంగా బుధవారం రిమ్స్ సమావేశ మందిరంలో సేఫ్ మదర్‌హుడ్ డే (సురక్షిత మాతృత్వ దినం) నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాతా-శిశు మరణాల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించారు. పీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. గర్భిణీ స్త్రీలను ప్రారంభ దశలోనే గుర్తించడం, సమయానికి రిజిస్ట్రేషన్ చేయించడం, కనీసం నాలుగు ఏఎన్ సి చెకప్‌లు నిర్వహించడం, హై రిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించి తక్షణ చికిత్స అందించడం ద్వారా మాతృ మరణాలను తగ్గించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేంద్ర తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్, డిప్యూటీ సూపరింటెండెంట్ నరేందర్, గైనకాలజీ విభాగాధిపతి పద్మిని, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాధన, దీపక్ పుష్కర్ పాల్గొన్నారు.








## గురుకుల ఆణిముత్యాలు

**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని అక్కపెల్లిగూడ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం మొన్న అయిదవ తరగతి ప్రవేశానికి జరిగిన గురుకుల పరీక్షలు 28 మంది విద్యార్థులకు 23 మంది విద్యార్థులు సీట్లు సాధించగా దాంతో పాటుగా జరిగిన ఆరు నుండి తొమ్మిదవ తరగతి గురుకుల బ్యాక్లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షలు కూడా ఈ రోజు 8 మంది విద్యార్థులు రాయగ అందులో మొదటి దశలో ఐదుగురు విద్యార్థులు గురుకుల సాధించడం పట్ల ఎస్ఎంసి చైర్మన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాధికారి విజయకుమార్ అభినందించారు. అక్కపెల్లి కూడా పాఠశాల అంటే పోటీ పరీక్షలకు ముందుంటుందని మరోసారి చాటి చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

## ఒకరు బైండోవర్

**సిర్పూర్ (టి), ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ సాజిద్‌ను బుధవారం తహసీల్దార్ రహీమొద్దీన్ ఎదుట బైండో వర్ చేసినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఈ నెల 4న బస్టాండ్ ప్రాంతంలోని టీపాయింట్ వద్ద జరిగిన గొడవలో భాగంగా నిందితుడిని బైం డోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## 15వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి పర్యటన

### వార్డు సమస్యలు విన్న వించిన కౌన్సిలర్ వసంత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణం 15వ వార్డు టేకులబస్తీలో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి బుధవారం పర్యటించారు. వార్డులో 10 ఏళ్ళుగా పేరుకు పోయిన సమస్యలను ఈసందర్భంగా కౌన్సిలర్ చింతల వసంత కమిషనర్ కు విన్నవించారు. వార్డులో డ్రైన్ పూడిక తీపించాలని, వార్డులోని స్లమ్ ఏరియాలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డులో వీధుల్లో సీసీ రోడ్డు మంజూరు చేయాలని, అన్ని గల్లీల్లోనూ మురికి కాలువలు నిర్మించాలనికోరారు. అవసరం ఉన్న చోట విద్యుత్ స్థంబాలు వేయించాలని,వార్డులో కొన్ని వీధుల్లో మున్సిపల్ నల్ల పైప్ లైన్లు లేవని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. త్రాగు నీటి సరఫరా పైపు లైన్లు వేయాలని ఇంటింటా నల్లా కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కమిషనర్‌ను కోరారు. మున్సిపల్ కమిషనర్ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తొలగించేందుకు ఎలక్ట్రికల్ ఇంజనీర్‌తో మాట్లాడి క్లియర్ చేయిస్తానన్నారు. 15వ వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదించనున్నట్లు హామీ ఇచ్చారు. వార్డులో చెత్త సేకరణకు వచ్చే ఆటో ట్రాలీలో మాత్రమే చెత్త వేయాలని ప్రజలను కోరారు. రోడ్డుపై చెత్త వేస్తే పై జరిమాన విధిస్తామన్నారు. కమిషనర్ పర్యటనలో మున్సిపల్ శానిటర్ ఇన్స్పెక్టర్ సునీల్, జవాన్‌లు ఇంద్రపాల్, రామస్వామి ఉన్నారు.

## బాధితుడిని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటాం

**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

కుంటాల మండలంలోని వెంకూర్ గ్రామానికి చెందిన నారాయణ అనే రైతుకు చెందిన 50 గుంటల మొక్కజొన్న చోరీకి గురికాక ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. బుధ వారం ఆ పార్టీ నాయకులు శ్రీనివాస్ రైతులు పరామర్శించి ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని భరోసా కల్పించారు. జరిగిన నష్టం పై విచారణ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సాగర్‌రావు మహేష్ తదితరులు ఉన్నారు.





## సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పించాలి

### మెనూ ప్రకారం భోజనం అందించాలి

### విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలి

**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సంక్షేమ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అడిషనల్ డైరెక్టర్ సి శ్రీధర్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని. తాగునీటి సౌకర్యం కల్పించాలని. మరుగుదొడ్లు మూత్రశాలను తప్పని సరిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి దయానంద్, లత, అధికారులు మాణిక్ రావు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## 108 సిబ్బందికి సన్మానం

**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన జన్నారం మండల 108 సిబ్బంది ఈఎంటీ కిషన్ పైలట్ రఫీక్‌లకు రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం చాలా సంతోషకరం ఈ సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తహసీల్దార్ రామ్మోహన్ ,ఎఎంసి వైస్ చైర్మన్ సయ్యద్ ఫసీఉల్లా మాజీ ఎంపీటీసీ ఎండి రియాజుద్దీన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఎం ఏ రజ్జాక్, పొనకల్ వార్డ్ మెంబర్ మొహ్సిన్ షా ఖాన్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సాధు పాష, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్ షా, నాయకులు మౌలానా నర్సింగరావు పాల్గొన్నారు.



## అరాచకాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

### ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు - బీఆర్ఎస్ నాయకులు

**మందమర్రి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలసీలో భాగంగా చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఫిబ్రవరి 17న క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఘటనలో న్యాయస్థానం మంజూరు చేసిన బేయిల్‌లో విధించిన షరతు మేరకు మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రామిడి కుమార్, మహేందర్, శిద, బెల్లం అరుణ్, బెల్లం అశోక్, సీపెల్లి సాగర్, మద్ది శంకర్, కొంగల తిరుపతి రెడ్డి బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో పాలక మండలి ఎన్నిక సందర్భంగా అల్లర్లు సృష్టించిన అధికార కాంగ్రెస్ నాయకులు దాడులకు తెగబడి అధికార బలంతో తమ పైనే అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. అలవికానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలసీలను అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా క్యాతనపల్లి మున్సిపాలిటీలో చివరికి న్యాయమే గెలిచిందని ప్రజాతీర్పు మేరకు బీ ఆర్ఎస్ పాలక మండలిని ఏర్పాటు చేసి ము న్సిపాలిటీని కైవశం చేసుకుందని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా మోసపూరిత హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ సాగిస్తున్న అరాచక పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.





## సీఎంఆర్ చెక్కుల పంపిణీ

కుభీర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
కుంటాల గ్రామానికి చెందిన మట్ట గంగవ్వ, నీలి గౌత మి, అరిగెల శంకర్, జక్కుల శ్రీనివాస్‌ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బుధ వారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుంటాల గ్రామ సర్పంచ్ జక్కుల గజేంధర్ జిల్లా నాయకులు మాజీ వీఫ్రా అరుణ రమణారావు, లోలం భూమన్న, సాయిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతిలో పేలిన స్మార్ట్ ఫోన్

నర్సాపూర్ (జి), ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలో బుధవారం యువకుడి చేతిలో స్మార్ట్ ఫోన్ పేలిన ఘటనలో పెనుప్రమాదం తప్పింది. కుస్లీ గ్రామానికి చెందిన ఆకాష్ కూరగాయలు కొను గోలు చేసేందుకు మండల కేంద్రంలోని వారసంతకు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో ఆటోలో కూర్చుని ఫోన్‌లో మాట్లాడుతుండగా అతని చేతిలోనే పేలిపో యింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో యువకుడికి ఎలాంటి గాయాలు కాలేదు. బహిరంగ ప్రదేశంలో ఈ ఘటన జరగడంతో స్థానికులు షాక్‌కు గురయ్యారు. బ్యాటరీ వేడెక్కడం, సాంకేతిక లోపం వల్ల ఈ ప్రమా దం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో మొబైల్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## గంజాయి స్వాధీనం

సిర్పూర్ (టి), ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో బుధ వారం ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి గంజాయిని స్వాధీ నం చేసుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. రైల్వేస్టేషన్ ఏరియా ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అను మానాస్పదంగా కనిపించిన సిర్పూర్ (టి) గ్రామానికి చెందిన ప్రీతన్, కాగజ్‌నగర్ మండలం ఈజ్‌ం బెంగాలీ క్యాంపునకు చెందిన పం కజ్మండల్ వద్ద 45 గ్రాముల గంజాయి లభించినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేడు శనగ కొనుగోళ్లు నిలిపివేత

తాంసి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
తాంసి సబ్‌మార్కెట్‌లో చేపడుతున్న శనగ కొనుగోళ్లు గురువారం నిలిపివేస్తున్నట్లు సెంటర్ ఇంచార్జీ శ్రీని వాస్ తెలిపారు. తాంసి సబ్‌మార్కెట్ యార్డులో శనగ నిల్వలు ఎక్కువగా ఉండడంతో గురువారం ఎటువంటి కొనుగోళ్లు చేపట్టడం జరగదన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నేటి నుంచి హరినామ సప్తాహం

ఇచ్చోడ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
ఇచ్చోడ మండలంలోని జామిడిలో ఈనెల 9 గురు వారం నుంచి 16 వరకు అఖండ హరినామ సప్తాహం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం వివరాలు వెల్లడించారు. 9న యావత్మల్‌కు చెందిన నమ్రతతాయి ప్రవచనం, 10న లతూర్‌కు చెందిన ఆశ తాయి, 11న వినోద్ వాడికి చెందిన ప్రణవ్మహరాజ్, 12న వైషలితాయి ఇంగోలికర్, 13న మధుకర్ మహరాజ్ 14న హలందికి చెందిన శివాజీ మహరాజ్, 15, 16న వైష్ణవ సదన్ పీఠాధిపతి నారాయణ్ మహ రాజ్ ప్రవచనాలు ఉంటాయ న్నారు. ప్రతీరోజు ఉద యం 4 నుంచి 6 గం టల వరకు కాకడ హారతి, 7 నుంచి 10 వరకు జ్ఞానేశ్వర్ పారాయణం, 10 నుంచి 10 వరకు భజన, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు రామయణ కథ, రాత్రి 8 నుంచి 10.30 వరకు హరికీర్తన్, హరిజాగరణ్ కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు తదితరులు తెలిపారు.

# పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణంపై వివాదం

- పోలీస్ క్వార్టర్స్ సమీపంలో వద్దంటూ అభ్యంతరం
- రూ.8 లక్షలతో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ నిర్మాణం
- క్వార్టర్స్ సమీపంలో నిర్మాణం వల్ల దుర్వాసన వస్తుందంటున్న సీఐ గురుస్వామి
- నిబంధనల ప్రకారమే 35 అడుగుల దూరంలో స్థలం ఎంపిక చేశామన్న సర్పంచ్
- ఇప్పటికే రూ. 50 వేలు ఖర్చు అయిందని వివరణ...



బోథ్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవ రణలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణంపై వివాదం నెల కొంది. పాఠశాలలో రూ. 8 లక్షలతో ఉపాధిహామీ పథకంలో భాగంగా పంచాయ తీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్ నిర్మాణం చేపడుతున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం స్థానిక పోలీస్ క్వార్టర్స్ సమీపంలో ఉంది. నిర్మాణం చేపడితే మురుగునీరు, దుర్వాసన వచ్చే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. కాగా బుధవారం సీఐ గురుస్వామి మరుగు దొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్మాణం పాఠశాల ఆవరణలో మరో చోట నిర్మించాలని సర్పంచ్ కుర్మె మహేందర్, ఎంపీడీవో రమేశ్‌లకు సూచించారు. సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ స్పందిస్తూ, పాఠశాల ప్రాంగణంలోనే పీఆర్ అధికారులు సూచిం చిన మేరకు ఈ స్థలాన్ని ఎంపిక చేశామన్నారు. పోలీస్ క్వార్ట ర్స్‌కు నిర్మాణ స్థలానికి మధ్య 35 అడుగుల దూరం ఉందని, విద్యార్థుల సౌకర్యార్థం ఈ నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఇప్పటికే పనుల కోసం 50 వేల రూపాయల వరకు ఖర్చు చేశామని, పేర్కొన్నారు. తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేశ్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి పరి శీలించారు. ఎస్సై పురుషోత్తం, ఆర్ఐ సునీత కాంగ్రెస్ నాయ కులు ఉమేష్, మహేందర్, చంటి, షేక్ షాకీర్లు ఉన్నారు.

## పీట్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పీట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనం చెల్లించాలని టీవీఏజేఏసీ జిల్లా చైర్మన్ రాథోడ్ సంజీవ్ డిమాండ్ చేశారు. ఒక రోజు సమ్మెలో భాగంగా బుధవారం ఇచ్చోడ సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్హత మేరకు ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేసి ఓ అండం సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. కన్వీనర్లు శ్రీనివాస్, పాండు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుభాష్, ముక్తార్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



చెన్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై మధుసూదన్ తెలిపిన మేరకు వివరాల ఇలా ఉన్నాయి.. చెన్నూర్ మండలం సుం దరశాలకు చెందిన బొమ్మ రాంరెడ్డి, రమ దంపతుల కుమారుడు హరికృష్ణ (28), కుమార్తె ఉన్నారు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్న రాంరెడ్డి పంట దిగుబడి రాలేదని మనస్తాపంతో పదిహేనేళ్ల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకు న్నాడు. దీంతో రమ కష్టపడి కుమారుడు, కూతుర్ని చదివించింది. బీటెక్ పూర్తి చేసిన హరికృష్ణ తల్లికి భారం కావద్దనుకుని నాలుగేళ్ల క్రితం ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. కొంతకాలం అక్కడి ఓలా, ఉబెర్ కంపనీలో కారు డ్రైవర్‌గా పనిచేశాడు. కారును కొనుగోలు చేసి అదే కంపెనీకి అద్దెకు ఇచ్చాడు. ఈక్రమంలో లాస్ కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నెల 6న స్వగ్రామానికి వచ్చాడు. 7న హైదరాబాద్‌కు వెళ్తానని ఇంట్లో చెప్పి మంచిర్యాలకు వెళ్లి ఓలాడ్జిలో గది అద్దెకు తీసుకున్నాడు. మంగళవారం రాత్రి గదిలో పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడు. అప్పుడు తండ్రి ఇప్పుడు కుమారుడు మృతి చెందడంతో తల్లి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపు తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రేమ వ్యవహారమే ప్రాణం తీసిందా?

- గూడెం వద్ద మహారాష్ట్ర యువకుడి దారుణ హత్య
- గూడెం సమీపంలో రక్తపు మడుగులో మహారాష్ట్ర యువకుడి మృతదేహం
- మెడ, చేతులపై తీవ్ర గాయాలు..
- క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో రంగంలోకి దిగిన పోలీసులు
- మృతుడు కునాల్‌తో కలిసి వచ్చిన యువతి మాయం
- ఇంటికి తాళం వేసి పరార్
- యువతితో పాటు మరో ముగ్గురు కలిసి హత్యకు పాల్పడి ఉంటారని పోలీసుల అనుమానం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ వహీదుద్దీన్



చింతలమానేపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
చింతలమానెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శివపెల్లి సమీ పంలో గూడెం వద్ద మహా రాష్ట్రకు చెందిన కునాల్ బాబురావ్ అవుత్కార్ (28) హత్యకు గురైనట్లు ఎస్సై జీవన్ తెలిపారు. గ్రామ సమీపంలో బుధవారం గుర్తుతెలియని మృతదేహం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమా చారం అందించారు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీ సులు మహారాష్ట్రలోని అహేరి తాలూకా ఇందారం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మంగళ వారం సాయంత్రం ఒక యువతితో ద్విచక్రవాహ నంపై వచ్చినట్లుగా విచారణలో తెలిసింది. చేతిపై, మెడమీద గాయాలు ఉండడంతో హత్య జరిగినట్లుగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సమాచారం మేరకు అహేరి సమీపంలోని యువతి ఇంటికి పోలీ సులు వెళ్లగా తాళం వేసి ఉన్నట్లు తెలిసింది. హత్యలో యువతితో పాటు మరో ఇద్దరు లేదా ముగ్గురు పాల్గొని ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. యువతితో సన్నిహిత సంబంధం ఉన్నట్లుగా మృతుని గ్రామంలో విచారణలో తెలిసింది. దీంతో ప్రేమ వ్యవహారం కోణంలో పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. క్లూస్ టీం, పోలీసు జాగిలాలతో ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలాన్ని కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్, కౌటాల సీఐ సంతోష్ పరిశీలించారు. మృతుని సోదరుడు అవుత్కార్ అక్షయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై వివరించారు.




### మన చేతుల్లోనే

## హైందవ ధర్మ పరిరక్షణ

### కమలానంద భారతి

ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
హైందవ భారత దేశంలో ధర్మ పరిరక్షణ మన చేతుల్లోనే ఉందని అది కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందని శ్రీశ్రీశ్రీ గన్నవరం పీఠాధిపతి కమలానంద భారతి అన్నారు. బుధవారం కుంటాల మండలంలోని ఓలా గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్నారు. మొదట హనుమాన్ శివాలయంలో పూజ లు నిర్వహించారు. మహిళల కుంకుమార్చన చేశారు. ధర్మ పరిరక్షణ సంస్కృతి పరిరక్షణ, హిందూ బంధువుల ఐక్యతతోని సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్య క్రమం ఆర్ఎస్ఎస్ ప్రముఖ కేశవ్, సర్పంచ్ కట్ట రవి, అధ్యక్షులు గోన వెంకటేష్, నిర్వాకులు పాల్గొన్నారు.

## వరకట్నం నిషేధంపై తీర్మానం

నార్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
నార్నూర్ మండలంలోని బలాన్పూర్ గ్రామస్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై గ్రామంలో జరిగే వివాహాల్లో వరకట్నం తీసుకోవద్దని బుధ వారం గ్రామంలో గ్రామపటేల్ కోవ తిరుపతి ఆధ్వ ర్యంలో గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమాజంలో పెరుగుతున్న వరకట్నపు సమస్యను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గేడం అమృత్ రావు వివాహానికి గ్రామస్తులు రూ. 20,501 ఆర్థిక సాయం అందజేశారు. వరకట్నం లేకుండా వివాహ్మణ్, మెస్రం పైకు, కోట్నాక్ జన్ను, ఇందురశావ్‌లు జరగాలని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల కు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ సహా యం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవరీ కోవ భీంరావ్, కోవ భీంరావ్, గేడం లక్ష మెస్రం రాము, కోవ వినాయకరావు, ఆత్రం రా ము, కారోబారి కోట్నాక్ పిరజీరావు, ఆత్రం పరమే శ్వర్, గేడం గణపతరావు, కోవ ధర్మ పాల్గొన్నారు.





## ప్రభుత్వ బడుల్లో 'కార్పొరేట్' విద్య

# విద్యార్థులకు సకల సదుపాయాలు





- కేజీబీవీ, ఎస్సీ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ ఆదేశం
- మెనూ ప్రకారం పౌష్టికాహారంతో పాటు శుద్ధ జలం అందించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

**భీమారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, విద్యార్థుల గదులు, వంటశాల, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టిందని, విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ : 16 మందిపై కేసు



**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

**వివరాలు వెల్లడించిన ముథోల్ సీఐ రవీందర్ నాయక్**

శాంతి భద్రతలకు భగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని.. కఠినంగా శిక్షిస్తామని ముథోల్ సీఐ రవీందర్ నాయక్ హెచ్చరించారు. తానూరు మండలం కోలూరులో ఈనెల 5న ఆదివారం ఇద్దరు డీజే యజమానుల మధ్య జరిగిన గొడవకు సంబంధించి కేసు వివరాలను బుధ వారం తానూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై షేక్ జుబేర్ తో కలిసి వెల్లడించారు. కోలూరు గ్రామానికి చెం దిన మార్గెకర్ గోవింద్, డి. నాగనాథకు డీజేలు ఉన్నాయి. ఈనెల 5న ఆదివారం రాత్రి డీజే వ్యాపారం విషయంలో గ్రామంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి.. తీవ్ర గొడవకు దారి తీసింది. పాతకక్షలు దృష్టిలో పెట్టుకుని నాగనాథ్.. గోవింద్‌ను బస్టాండ్ ప్రాంతానికి పిలిపించి ఇనుపరాడ్డు, కర్రతో గోవిం ద్పై దాడి చేయగా తలతోపాటు ఇతర చోట్ల గాయాలయ్యాయి. గోవింద్ అక్కడి నుంచి తన ఇంటికి వెళ్లి కత్తి(తల్వార్)తో వచ్చి నాగనాథ్‌పై దాడికి యత్నించగా తప్పించుకొని పారిపోయాడు. అదేరోజు రాత్రి గోవింద్ తన కుటుంబీకులు, స్నేహితులతో కలిసి నాగనాథ్ ఇంటికి వెళ్లి గొడవకు దిగారు. దీంతో ఇరువర్గాల వారు రాళ్లతో దాడి చేసు కోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం తెలుసుకున్న తానూరు పోలీసులు కోలూరుకు వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. విచారణ చేపట్టిన పోలీసులు ఇరువురి నుంచి దాడికి ఉప యోగించిన ఇనుపరాడ్డు, కర్రలు, కత్తి స్వాధీనం చేసుకొని ఇద్దరి డీజేలను సీజ్ చేశారు. నాగనాథ్‌తోపాటు అతని వర్గమైన ఏడుగురు, గోవింద్ తోపాటు అతని వర్గంలోని ఏడుగురిపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వెల్లడించారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## స్కేటింగ్‌తో అయోధ్య, కేదార్‌నాథ్‌కు

# యువకుడి సాహస యాత్ర

**ఉట్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

చదువుల్లో రాణించేలా ఆశీర్వదించాలని ఓ యువకుడు స్కేటింగ్ ద్వారా అయోధ్య, కేదార్‌నాథ్ ఆలయాలకు బయలుదేరాడు. మండుటెండలో గుడిహత్నూర్ మండలం సీతాగొండి అటవీ ప్రాంతం గుండా వెళుతుండగా ఆ యువకుడిని 'ప్రభాత సమాచారం' పలకరించింది.. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం సిరిపల్లి ఫకీర్ నాయక్ తండాకు చెందిన కిరణ్ తన పేరు అని చెప్పాడు.. ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉన్నత చదువులు కొనసాగించేలా ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని భావించినట్లు తెలిపాడు. ఈ ప్రయత్నంలో భాగంగా తాను స్కేటింగ్ బూట్లు ధరించి, జాతీయ, కాషాయ జెండాలతో మండుటెండను సైతం లెక్కచేయకుండా బయలుదేరానని వివరించాడు. రోజుకు 40 నుంచి 50 కి.మీ. దూరం ప్రయాణిస్తున్నానని తెలిపాడు. స్కేటింగ్ బూట్ల కోసం రూ.10వేలు ఖర్చయ్యిందన్నాడు. అయోధ్య కేదార్‌నాథ్ దర్శనం అనంతరం తిరిగి స్కేటింగ్ చేస్తూనే ఇంటికి చేరుకుంటానని కిరణ్ తెలిపాడు.

# రహదారి నిబంధనలు మీరితే.. లైసెన్సులు రద్దు



- డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడింగ్‌పై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉక్కుపాదం
- హెల్మెట్ లేని ప్రయాణంపై ట్రాఫిక్ పోలీసుల నిఘా
- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు



**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో హాట్ స్పాట్‌లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులను వేగవంతం చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేసేందుకు కూలీల సంఖ్య పెంచాలని డీఆర్‌డీవో దత్తారావు అన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో బుచ్చన్నలతో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో గల టీఏలు, ఎఫ్ఏలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో పని చేసే కూలీల సంఖ్య పెంచాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ఉపాధి కల్పించాలని చెప్పారు. ప్రతి గ్రామంలో 100 మందికి పైగా కూలీలకు పని ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హాజరును పక్కాగా నమోదు చేయాలని సూచించారు.







# రణ్‌వీర్ సింగ్ నా లక్కీ ఛార్మ్

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ తన లక్కీ ఛార్మ్ అని మృణాల్ ఠాకూర్ అన్నారు. ఆయన వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. తన కెరీర్ ప్రారంభ రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఆమె నటించిన 'డెకాయిట్' విడుదల నేపథ్యంలో ప్రచారంలో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో రణ్‌వీర్ గురించి ఆమె మాట్లాడారు."ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి కారణం రణ్‌వీర్ సింగ్ ఆయన నా లక్కీ ఛార్మ్. ఒక్క మాటలో చెప్పాలంటే నేను ఈ పరిశ్రమలో కొనసాగడానికి కూడా ఆయనే కారణం. మోడల్‌గా ఉన్న రోజుల్లో ఆయనతో కలిసి యాడ్‌లో నటించా. ఆ యాడ్ టీవీలో రావడం మొదలైన తర్వాతే సినీ దర్శకులు నన్ను గమనించి అవకాశాలు ఇచ్చారు. అందుకే నా కెరీర్ క్రెడిట్ ఆయనకే ఇస్తాను. రణ్‌వీర్ చాలా మంచి వ్యక్తి. ఎన్నోసార్లు సాయం చేశారు" అని మృణాల్ చెప్పారు.ఇటీవల వచ్చిన 'ధురంధర్ 2'పై ఆమె ప్రశంసలు కురిపించారు. "నేను ఆ సినిమా చూస్తున్నప్పుడు రణ్‌వీర్ సింగ్‌ను చూడలేదు. హమ్జా అనే పాత్రను మాత్రమే చూశాను. ఎందుకంటే ఆయన తన క్యారెక్టర్‌లో అంతగా ఒదిగిపోయారు. పాత్ర కోసం చాలా కష్టపడతారు. ఆయన విషయంలో నేనెంతో గర్వపడుతున్నాను. ఆయన చేసే ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. రణ్‌వీర్ ఏదైనా చేయగలరు" అని అన్నారు.




# బన్నీ-అట్లీ 'రాకా'

అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న సినిమా పేరు ఖరారైన సంగతి తెలిసిందే. బన్నీ పుట్టినరోజు సందర్భంగా 'రాకా' అనే టైటిల్‌ని ప్రకటిస్తూ చిత్ర బృందం బుధవారం ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఉన్న అంచనాలను ఈ పోస్టర్ పెంచేసింది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతుండటంతో.. ట్రెండింగ్‌లో నిలిచింది. మేకర్స్ ఏ కోణంలో ఈ పేరును పెట్టారో తెలియదుగానీ.. సినీ ప్రియుల్లో ఒక్కొక్కరు ఒక్కో విధంగా టైటిల్‌ని అర్థం చేసుకుంటున్నారు? అవేంటంటే?ప్రతి నెలలో వచ్చే పౌర్ణమిని రాకా అని అంటుంటారు. చీకటి అనే చెడుపై యుద్ధం చేసిన హీరో విజయానికి ప్రతీకగా ఆ పేరు పెట్టినట్లు అభిమానులు ఊహిస్తున్నారు.రాక్షసుడిని రాకాస అని కూడా అంటారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని సమాచారం. అందులోని నెగెటివ్ రోల్‌ని దృష్టిలో పెట్టుకుని 'రాకా' టైటిల్ ఫిక్స్ చేసినట్లు కొందరు భావిస్తున్నారు.రాకా అంటే క్రూరత్వం, ప్రమాదకరం, హింస అన్న అర్థాలు కూడా ఉన్నాయి.పౌర్ణమికి సంబంధించిన అపోహల గురించి కొందరు మాట్లాడుకుంటున్నారు. పౌర్ణమి.. మానవుల్లో క్రూర ప్రవర్తనకు కారణమవుతుందని, పున్నమి వేళ మనుషులు తోడేళ్లుగా మారేవారనే అపోహలుండేవి. పోస్టర్‌లో బన్నీ గుండుతో, ముఖంపై చేయి అడ్డుపెట్టుకుని కనిపించారు. ఈ చేయి తోడేలును గుర్తుచేస్తోందని, హీరో పౌర్ణమి నాడు ఇలా మారే మారుతాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.

# బ్రేకప్ స్టోరీస్ బయటపెట్టిన కృతి

ఉప్పెన' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన కృతి శెట్టి, త్వరలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (LIk) సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ క్రేజీ లవ్ స్టోరీలో కృతి సరసన 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఈ జంట తమ వ్యక్తిగత జీవితంలోని బ్రేకప్‌ల గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఇంటర్వ్యూలో కృతి శెట్టి తన లవ్ లైఫ్ గురించి ఓపెన్ అయిపోయింది. "నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను. కానీ గతంలో నా జీవితంలో ఒకసారి బ్రేకప్ జరిగింది. ఆ విషయం మా అమ్మకు కూడా తెలుసు.ఇక సోషల్ మీడియా విషయానికొస్తే.. ఎవరైనా నా గురించి కావాలని నెగిటివ్‌గా ప్రచారం చేస్తే మాత్రం వెంటనే వారిని బ్లాక్ చేస్తాను" అంటూ క్లారిటీ ఇచ్చింది. కృతి చేసిన ఈ బ్రేకప్ కామెంట్స్ చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇక హీరో ప్రదీప్ రంగనాథన్ తనదైన స్టైల్‌లో ఫన్నీగా స్పందించాడు. "నేను సింగిల్ అని చెప్పుకోవడానికే గర్వపడతాను. నా జీవితంలో ఒకటి కాదు, చాలా బ్రేకప్‌లు జరిగాయి. నేనైతే ఎవరినీ బ్లాక్ చేయలేదు కానీ, అవతలి వాళ్లే నన్ను బ్లాక్ చేశారు. ముఖ్యంగా నా కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు నేను ChatGPT కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడిని" అంటూ నవ్వులు పూయించాడు. ఒకప్పుడు అంతలా రిప్లైలు ఇచ్చినా ఇప్పుడు మాత్రం సింగిల్‌గానే మిగిలిపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.



## వైద్య వృత్తి సవాల్‌తో కూడుకున్నది
# ఒత్తిడికి క్రీడలే విరుగుడు





- మెడికల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- విద్యార్థులు విద్యతో పాటు సంగీతం, చిత్రలేఖనానికి సమయం కేటాయించాలి
- అందుబాటులోకి మూడు ప్రత్యేక బస్సులు..
- వైద్య కళాశాలకు త్వరలో 'పీజీ' తరగతులు

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

వైద్య వృత్తి సవాళ్లతో కూడుకుందని, ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి వైద్య విద్యార్థుల కొరకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతినిత్యం క్రీడలకు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం 3 బస్సులను ఏర్పాటు చేసిందని, వైద్య విద్యార్థుల క్షేత్ర పర్యటనలు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల సందర్శన, ఇంటర్న్ షిప్ కొరకు ఈ బస్సులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 సం.ల నుంచి 15 సం.ల వరకు ఉపయోగంలో ఉంటాయని తెలిపారు. వైద్య విద్యార్థుల ప్రత్యేక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైద్య విద్యార్థులు క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం ద్వారా తమ ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం క్రీడా సామాగ్రిని కేటాయించిందని, విద్యార్థులు వైద్య విద్యతో పాటు క్రీడలు, ఇతర సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, విద్యపై మరింత ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనం అమ్మితే.. కటకటాలే



- దళారుల ఆగడాలపై ఉక్కుపాదం..
- టాస్క్‌ఫోర్స్ బృందాల రంగప్రవేశం
- జిల్లా సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు:
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- గతేడాది 17 కేసులు, 54 మంది అరెస్ట్
- ఈసారి నిబంధనలు మరింత కఠినం..



**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎసిపిలు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసెట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాల వాడకం వలన రైతులకు, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని, రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తన నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దారులు, ఏ డి ఏ లు, ఎస్‌ఐ లు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎల్లారం రోడ్డు.. నరకానికి దారి!

**ఆరేళ్లుగా అసంపూర్తిగా పనులు**

**కంకర తేలి అధ్వాన్నంగా మారిన రహదారి**

**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

**రూ.40 లక్షలు మంజూరైనా పట్టించుకోని కాంట్రాక్టర్**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రం నుంచి ఎల్లారం గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి అధ్వాన్నంగా మారింది. రోడ్డు మరమ్మతు పనులు ఆలస్యం కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్ పనులను సకాలంలో పూర్తి చేయకుండా వదిలేయడంతో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని ఏళ్ల గడుస్తున్నా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదు. 2018లో రోడ్డు నిర్మాణం, మరమ్మతులకు గాను 40 లక్షల నిధులు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ కొంత దూరం కంకర పోసి పనులను పూర్తి చేయకుండా వదిలి వేశారు. ఎల్లారం, కంచర్‌గూడ గ్రామాల ప్రజలు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. కంకర తేలి ఉన్న ఈ రోడ్డు పై వెళ్లాలంటే నిత్యం నరక యాతన పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులైతే ఎదో ఒకచోట పడి గాయాలపాలవుతున్నా రని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ రోడ్డు దెబ్బతినడంతో గ్రామానికి వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని చెబుతున్నారు. ప్రతి రోజు జిల్లా కేంద్రానికి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డు వెంట అతి కష్టంగా రాకపోకలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇక నైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరు తున్నారు. అధికారులు పట్టించుకోకుంటే కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని గ్రామస్తులు చెబుతున్నారు.

## సేంద్రియ సాగుపై ఆసక్తి

**పశువుల ఎరువుపై మొగ్గు చూపుతున్న రైతులు**

**జిల్లాలో పశువుల ఎరువుకు డిమాండ్**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

రసాయనిక ఎరువుల వినియోగం అధిక మోతాదులో వినియోగిస్తుండటంతో మట్టిలోని భూసారం దెబ్బతింటోంది. తెగుళ్ల ఉధృతి పెరిగి సరైన దిగుబడులు రాక అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోతున్నారు. అంతేకాకుండా రసాయన ఎరువులు, పురుగు మందులతో భూసారం తగ్గి ప్రకృతిని దెబ్బతీయటం, మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ ఆలోచనలు చేస్తున్నారు. ఈ ఏడాది యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎకరాకు రెండు, మూడు బస్తాలు మాత్రమే కేటాయించారు. దీంతో రైతులు తమ పంట పొలాల్లో భూసారాన్ని పెంచుకునేందుకు సేంద్రియ ఎరువుల వాడకంలో ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాలో చాలా మంది రైతులు తమ పంట పొలాల్లో భూసారాన్ని పెంచుకునేందుకు నల్ల మట్టి, ఆవు, మేకల, గొర్రెల పేడ, సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతున్నారు .పత్తి పంట పూర్తయిన చేనుల్లో గొర్రెల, మేకల మందలను కూర్చోపెడుతున్నారు.

**పంట పొలాల్లో పశువుల ఎరువులు..**

జిల్లాలోని 15 మండలాల్లో సుమారు 1.20 లక్షల మంది రైతులు ఉండగా జిల్లా వ్యాప్తంగా 4.5లక్షల ఎకరాలలో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో ఎక్కువగా 3.5 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేస్తుండగా, మిగతా భూముల్లో వరి, కంది, జొన్న మొక్కజొన్న, పెసర తదితర పంటలను వేస్తున్నారు. రసాయన ఎరువులపై పరిమితులు రావడంతో రైతులు తమ పంట చేలల్లో, పొలాల్లో మేకలు, గొర్రెల మందలను కూర్చోపెడుతున్నారు. 500 నుంచి 100 గొర్రెలు, మేకలు ఉన్న మందకు రోజుకు 1000 రూపాయల నుంచి 1500 రూపాయలు ఇచ్చి పంట పొలాల్లో పెడుతున్నారు. నేరుగా పంట పొలాల్లో , చేనుల్లో మందలను ఏర్పాటు చేయడంతో ఎకరాకు 6,000 రూపాయల వరకు ఖర్చవుతోంది. దీంతో పశువుల ఎరువుకు డిమాండ్ పెరుగుతోంది. ఒక్కసారి పశువుల ఎరువులు పంట చేనుల్లో వేస్తే మూడు సంవత్సరాలు పనిచేయడంతో రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అధికంగా గిరిజన గ్రామాలు ఉండటం, చాలా గ్రామాల పక్కనే అటవీ ప్రాంతం ఉండటంతో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెల పశుపోషణ ఎక్కువగా ఉంది. దీంతో చాలా మంది రైతులు సేంద్రియ ఎరువులు పంట పొలాల్లో వాడుతున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పంట దిగుబడి ఎక్కువగా వస్తుండటంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. గ్రామాల్లో ఎరువును కొనుగోలు చేస్తూ పంట పొలాల్లో వేసుకుంటున్నారు. గ్రామాల్లో నిల్వ చేసిన సేంద్రియ ఎరువులు ఒక్కో లారీకి 15,000 రూపాయల నుంచి 20,000 రూపాయల ధర పలుకుతోంది.

# అడవి తల్లి ఒడి నుంచి..
# ఆకాశపు అంచులకు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**తెలంగాణ ముఖద్వారం, గిరిజన హృదయస్పందన ఆదిలాబాద్ జిల్లా చరిత్రాత్మక మలుపునకు సిద్ధమైంది. జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన విమానాశ్రయ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది.** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు ఆదిలాబాద్‌కు తీపి కబురు అందించారు. కేవలం పౌర విమానయానమే కాకుండా, వ్యూహాత్మక రక్షణ అవసరాలను సైతం తీర్చేలా 'మెగా ఎయిర్‌పోర్ట్' నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఈ నెల 17వ తేదీన ఉన్నత స్థాయి అధికారుల బృందం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించనుండటంతో జిల్లాలో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది.

- ఆదిలాబాద్‌కు 'రెక్కలు'
- రాబోతోంది మెగా ఎయిర్‌పోర్టు
- ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు వడివడిగా అడుగులు
- ఆదివాసీ గిరిజన గడ్డపై నవయుగ విప్లవం
- అడవి బిడ్డల గడ్డపై విమానాల హోరు
- రక్షణ, పౌర అవసరాల కోసం భారీ విమానాశ్రయం
- ఉమ్మడి జిల్లా దశ మార్చనున్న కేంద్రం నిర్ణయం
- 17న ఆదిలాబాద్‌లో పర్యటించనున్న ప్రత్యేక అధికారుల బృందం సభ్యులు
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి



కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర పౌర విమానయాన మంత్రి
కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసుల దశాబ్దాల కల.. విమానం ఎక్కాలన్న సగటు మనిషి ఆశ.. ఇప్పుడు వాస్తవ రూపం దాల్చబోతోంది. తెలంగాణ ముఖద్వారంగా పిలవబడే ఆదిలాబాద్ గడ్డపై విమానాల హోరు వినిపించే రోజులు దగ్గరపడ్డాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం వెల్లడించిన వివరాలు జిల్లాలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. కేవలం పౌర విమానాలకే పరిమితం కాకుండా, వ్యూహాత్మక రక్షణ అవసరాలను సైతం తీర్చేలా ఒక భారీ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.

**రక్షణ శాఖ మాస్టర్ ప్లాన్.. సివిల్ ఏవియేషన్ గ్రీన్ సిగ్నల్...**

ఆదిలాబాద్‌లో ఇప్పటికే రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దీనిని కేవలం రక్షణ అవసరాలకే కాకుండా, ప్రజల రవాణా కోసం కూడా వినియోగించుకోవాలన్న ప్రతిపాదనకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. రక్షణ శాఖ శిక్షణ కార్యకలాపాలతో పాటు, పౌర విమానయాన టెర్మినల్‌ను ఇక్కడ నిర్మిస్తారు. దీనివల్ల ఆదిలాబాద్ ఒక పక్క దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తూనే, మరోపక్క వాణిజ్యపరంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడనుంది. ఈ నెల 17వ తేదీన రక్షణ మరియు పౌర విమానయాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, భూములను పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**450 ఎకరాలు ఇస్తే 'ఎయిర్ బస్' ల్యాండింగ్...**

ప్రస్తుతం ఉన్న 360 ఎకరాల భూమి రక్షణ అవసరాలకు సరిపోతుంది. అయితే, 'ఎయిర్ బస్' వంటి భారీ విమానాలు ల్యాండ్ అవ్వాలంటే కనీసం 430 నుండి 450 ఎకరాల అదనపు భూమి అవసరమని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ అదనపు భూమిని సేకరించి ఇస్తే, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రన్‌వే ఇక్కడ నిర్మితమవుతుంది. దీనివల్ల కేవలం చిన్న విమానాలే కాకుండా, భారీ విమాన సర్వీసులు కూడా ఆదిలాబాద్ నుండి నడిచే అవకాశం ఉంటుంది.

**ఉత్తర తెలంగాణకు మణిహారం...**

వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టుకు 3 నెలల్లో శంకుస్థాపన చేస్తామని ప్రకటించిన కేంద్రం, ఆదిలాబాద్‌ను కూడా అంతే ప్రాధాన్యతతో చూడటం విశేషం. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ వస్తే పారిశ్రామికంగా జిల్లాలోని సిమెంట్ పరిశ్రమలు, పత్తి మార్కెట్లకు భారీగా పెట్టుబడులు వస్తాయి. అదే విధంగా పర్యాటకంగా కుంటాల, పొచ్చెర వంటి జలపాతాలు, నిర్మల్ కొయ్యబొమ్మలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానిక యువతకు విమానయాన రంగంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయి. అదే విధంగా అత్యవసర సమయాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చి ప్రాణాపాయం తప్పుతుంది.

**కేంద్ర మంత్రుల పట్టుదల..**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఆదిలాబాద్‌లో చాలా కాలంగా ఉన్న డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ డిమాండ్‌ను ఆయన రాజ్‌నాథ్ సింగ్ మరియు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్, ఆదిలాబాద్‌తో పాటు కొత్తగూడెం మరియు పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద కూడా ఎయిర్‌పోర్ట్ ఫీజిబిలిటీపై సానుకూల నివేదికలు ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఎయిర్ పోర్టు నిర్మాణంపై కీలక ప్రకటన చేశారు.

---

# కరివేపాకు తింటే
# ఎంతో ఆరోగ్యం



కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను

» జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ

కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**

ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**

కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**

కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.





# కాగితాలకే పరిమితమైన 'డిజిటల్'కల

- తుప్పు పడుతున్న టీ-ఫైబర్ పరికరాలు!
- లక్షల నిధులు వెచ్చించినా లభించని 'లింక్'
- పంచాయతీల్లో అందని అంతర్జాల సేవలు!
- గ్రామాల్లో అటకెక్కిన 'టీ-ఫైబర్'
- అలంకారప్రాయంగా సోలార్ ప్లేట్లు, బ్యాటరీలు!
- పంచాయతీలకు అందని 'సాంకేతిక' ఫలాలు..
- ఏళ్లు గడిచినా అసంపూర్తిగానే డిజిటల్ సేవలు!

"గ్రామ పంచాయతీల పాలనలో పారదర్శకత పెంచేందుకు, ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'టీ-ఫైబర్' పథకం జిల్లాలో అభాసుపాలవుతోంది. లక్షల రూపాయల నిధులతో గ్రామాల్లో సోలార్ ప్లేట్లు, బ్యాటరీ వ్యవస్థలను ఏర్పాటు చేసినా, నేటికీ కేబుల్ అనుసంధానం జరగకపోవడంతో సాంకేతిక సేవలు అందని ద్రాక్షలా మారాయి. డిజిటల్ విప్లవం వస్తుందని ఆశించిన ప్రజలకు, అధికారుల నిర్లక్ష్యం నిరాశనే మిగులుస్తోంది."

**ఉట్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీలకు డిజిటల్ సేవలు అందించాలని లక్ష్యంతో 2017లో తెలంగాణ ఫైబర్ గ్రేడ్, (టి.ఫైబర్ పథకాన్ని) గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పెరుగుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం పెట్టుకున్నారు. మిషన్ భగీరథ పైప్లైన్‌తో పాటు ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు కేబుల్ ను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ భవనాలకు సోలార్ ప్లేట్లు, బ్యాటరీలు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేశారు. లక్షల రూపాయలు వెచ్చించి పథకాన్ని ప్రారంభించిన, నేటి వరకు ఆచరణలోకి రాలేదని పలువురు వాపోతున్నారు. గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, నిధుల ఖర్చు, పంచాయతీ సిబ్బంది జీవితపత్యాలు, ఆదా య, వయ్యాళ్ళు, పలు రకాల ధ్రువీకరణ పత్రా ల జారీ వంటి డిజిటల్ రూపంలో తీసుకురావాలన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. పంచా యతీలో డిజిటల్ సేవల విధానాన్ని ఐటీ శాఖకు అనుసంధానిస్తే కలిగే అవకాశాలు ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు ఇంటర్నెట్ కేబుల్ లో అనుసంధానమే జరగలేదు. జిల్లాలోని 473 గ్రామ పంచాయతీ భవనాల్లో టీ ఫైబర్ సేవల కోసం సోలార్ ప్లేట్ల ఏర్పాటు ద్వారా విద్యుత్ వసతి కల్పించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీలలో సోలార్ ప్లేట్లు, గదిలో బ్యాటరీలు ఇతరాత్ర పరికరాలు ను ఏర్పాటు చేశారు. గతంలో కొన్ని గ్రామ పంచాయతీలకు కంప్యూటర్లను అందించి కొన్నాళ్లు ఆపరేటర్లు సైతం నియమించుకున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఇవి వృధాగా మారాయి.. ఇంటర్నెట్ అనేది విలాసం కాదు, అవసరం. విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, రైతులకు మార్కెట్ సమాచారం, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందాలంటే టీ-ఫైబర్ పని చేయాల్సిందే. రూ.లక్షల సామాగ్రిని గదుల్లో పెట్టి తాళాలు వేయడం వల్ల ఎవరికి లాభమని జనం ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని గ్రామాల్లో సాంకేతిక సేవలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రిజర్వ్ ఫారెస్ట్‌లో వ్యవసాయం నిషేధం

**నేరడిగొండ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

రిజర్వ్ ఫారెస్ట్‌లో వ్యవసాయ నిషేధమని నేరడిగొండ ఎఫ్ఆర్వో గణేష్ అన్నారు. ట్రాక్టర్ల ద్వారా భూమిని దున్నడం లాంటివి చేపట్టవద్దన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ట్రాక్టర్లను ఉపయోగించి భూమిని దున్నుతున్నట్లు గుర్తించిన పక్షంలో ట్రాక్టర్లను ఆటవీ చట్టాల ప్రకారం స్వాధీనం చేసుకుం టామని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ఆటవీ సంపదకు నష్టం కలిగిస్తాయన్నారు. ఆటవీ సంపదను సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యతగా భావించాలని, ప్రజలు చట్టాలను కచ్చితంగా పాటించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

**నార్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

చిన్నారులు, గర్భిణులు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సర్పంచ్ బానోత్ కావేరి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య సబ్బం టర్ను ఆమె సందర్శించారు. సర్పంచ్ మాట్లాడుతూ జననం నుంచి ప్రభుత్వం అందించే టీకాలు చిన్నారులకు రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్య భద్రతను కల్పిస్తాయన్నారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో శిలా, ఆశ కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**నేరడిగొండ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం సురక్షిత మాతృత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఏలిటి నీలిమా రెడ్డి మాట్లాడుతూ.. గర్భం దాల్చినప్పటి నుంచి పౌష్టికాహారం తీసుకోవాలని, రక్త హీనత బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ మంజుల, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, మహిళా సమాఖ్య సిబ్బంది గంగాజల, గంగామణి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**నార్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలోని కొత్తపల్లి (హెచ్) గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం సర్పంచ్ చౌహన్ డిగాంబర్ సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, వంట విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# జోగు రామన్న 'గోడ' దూకుతారా..?

- పార్టీ మారే ముందే విమర్శలు చేయడం ఆయనకు అలవాటే
- కాంగ్రెస్‌లో చేరేందుకే సీఎం రేవంత్‌పై ఆరోపణలు
- గతంలో కేసీఆర్‌ను తిట్టి.. కండువా కప్పుకున్న చరిత్ర రామన్నది
- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మాజీ మంత్రి జోగు రామన్న ఎప్పుడు పార్టీ మారాలనుకున్న ఈ పార్టీలో చేరతారో అదే పార్టీపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. గతంలో సైతం టీడీపీ నుండి టీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌పై లేనిపోని ఆరోపణలు చేసి, మళ్లీ టీఆర్ఎస్ పార్టీలో చేరిన సం గతినీ గుర్తు చేశారు. ఇప్పుడు సైతం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే సీఎం రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారెమో అని అనుమానం వ్యక్తం అవుతోందన్నారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ మంత్రి జోగు రామన్న లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఆయన చేసిన ఆరోపణాల్లో ఎలాంటి పస లేదని అన్నారు. 2013లో అప్పటి కలెక్టర్ అహ్మద్‌బాబు ఆధ్వర్యంలో ఎయిర్ పోర్టు కోసం 1500 ఎకరాల స్థలాన్ని గుర్తించ డం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు మం త్రిగా ఉన్న జోగు రామన్న, ఎంపీగా ఉన్న నగేష్‌లు సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఒప్పించలేకపోయారని ఎద్దే వా చేశారు. 2018 ఫిబ్రవరిలో సీఎం హోదాలో చనక -కోరటకు వచ్చిన కేసీఆర్ భూ నిర్వాసితులకు ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ మంత్రిగా ఉన్న జోగు రామ న్న ఏ ఒక్క ఇంటినైనా కట్టించారా అని ప్రశ్నించారు. 9సంవత్సరాల్లో చనక కోరట ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చకే భూ నిర్వాసితుల కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.



2014లో కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటతో రూ.1100 కోట్ల నిధులతో మైనార్టీ స్కూల్‌ల నిర్మాణ పనులు ప్రారంభించగా ఇందులో రూ.600 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించినది నిజం కదా అని ప్రశ్నించా రు. తాను చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి రామన్న శ్వేత పత్రాన్ని విడుదల చేయడంతో పాటు సీఎంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు సుధాకర్ గౌడ్, సంజయ్, బీడీ చారి పాల్గొన్నారు.

# మామిడి రైతుకు కష్టకాలం

## ముంచిన తేనెమంచు తెగుళ్లు

**రెబ్బెన, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రతికూల వాతావరణం, అకాల వర్షాలు, తెగుళ్ల కారణంగా మామిడి రైతులకు ఈ ఏడాది కష్టకాలం ఎదురవుతోంది. పూత బాగానే వచ్చినా పిందె దశలో రాపోవడంతో దిగుబడి పడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో నాలుగైదేళ్ల నుంచి మామిడి సాగు చేస్తున్న రైతులు నష్టాలను చవి చూస్తున్నారు. ఈ సారి పూత ఆశాజనకంగా రావడంతో ఆశలు రేకెత్తించినా ఇటీవల ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలతో చాలా వరకు పూత రాలి పోయింది. ప్రస్తుతం పిందె దశలో ఉన్నప్పటికీ మళ్లీ ప్రతికూల పరిస్థితి ఏర్పడనుందనే ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో 1260 ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నట్లు ఉద్యాన శాఖాధికారులు చెబుతున్నారు. అత్యధికంగా రెబ్బెనలో 630 ఎకరాల్లో, కాగజ్‌నగర్‌లో 120 ఎకరాల్లో, సిర్పూర్(టి)లో 90 ఎకరాల్లో, దహెగాంలో 80 ఎకరాల్లో, చింతలమానేపల్లి, పెంచికలపేట, తిర్యాణి తదితర మండలాల్లో పదుల సంఖ్యల ఎకరాల్లో రైతులు పండిసేత్తున్నారు. గతేడాది పోల్చితే ఈ సారి 70 ఎకరాల వరకు విస్తీర్ణం పెరిగింది. ఉష్ణోగ్రతలు ఇతర జిల్లాలతో పోలిస్తే కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భిన్నంగా ఉంటాయి. ఇదే మామిడి సాగును కలిసి రావడం లేదని అధికారులు చెబుతున్నారు. మిగితా జిల్లాలో అక్టోబరు, నవంబరు నెలలో చెట్టుకు పూత రాగా ఇక్కడ మాత్రం ఒక నెల ఆలస్యంగా డిసెంబరులో వస్తుంది. వరుసగా నాలుగైదేళ్ల నుంచి నష్టాలను చూసిన జిల్లా రైతులు ఈ ఏడాది చెట్టుకు ఆకులు కూడా కనిపించని రీతిలో పూత పూయడంతో ఎకరానికి సుమారు 8 టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేసుకున్నారు. కాగా ఉష్ణోగ్రతల మార్పుతో తేనెమందు పురుగు ఆశిస్తుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో ఫంగస్ సోకి పూత రాలిపోగా పిందెలపై ప్రభావం చూపుతోంది. దాని నివారణకు క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తే పెట్టుబడి పెరిగే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా చెట్లపై పూతను చూసి రూ.లక్షల్లో లీజుకు తోటలను తీసుకోగా తీరా నష్టాలను భరించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. మామిడి రైతులకు ప్రతి కూల పరిస్థితులు ఏర్పడ్డాయని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎంఏ నదీమ్ తెలిపారు. జిల్లాలో అకాల వర్షం కురవడం, పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా రాత్రి చల్లగా ఉండడంతో వాతావరణం నిలకడగా ఉండదు. మామిడి చెట్లపై తేనెమంచు తెగుళ్ల ప్రభావం చూపుతోంది. ఇప్పటికే పూత రాలి పోగా ప్రస్తుతం పిందె దశలో ఉంది. దీని నివారణ కోసం క్లోరిపైరిపాస్ ద్రావణాన్ని అలాగే ఫండిపైడ్ పౌడర్‌ను పిచికారీ చేస్తే ఫలితం ఉంటుంది.

## కేసుల పరిష్కారంలో పూర్తి సహకారం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

కేసుల పరిష్కారంలో న్యాయవాదులకు పూర్తి సహకారం అందిస్తానని ఫ్యామిలీ కోర్టు జడ్జి డానిరూత్ అన్నారు. స్థానిక ఫ్యామిలీ కోర్టు జడ్జిగా ఉన్న లక్ష్మీకుమారి హైదరాబాద్ సిటీ కోర్టుకు బదిలీ కాగా ఆమె స్థానంలో డానిరూత్ వచ్చారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జడ్జి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు పరస్పరం సహకరించుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందేలా పని చేయా లన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు చందుసింగ్, భావన పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మారుమూల గిరిజన గ్రామమైన బాబ్జిపేట్‌లో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు గుండాల బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో చిన్న పిల్లల సంఖ్య ఎక్కువ ఉండి వారిని వారి తల్లిదండ్రులు సమీప పట్టణలకు పంపించాల్సిన పరిస్థితి ఉం దన్నారు. పాఠశాలలో సరిపడా గదులు అందుబాటులో ఉండి, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. అధికా రులు బాబ్జిపేట్ గ్రామాన్ని సందర్శించి ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.




## కాలం చెల్లిన మందులతో
# పసికందు ప్రాణాలతో చెలగాటం

- మంచిర్యాలలో దారుణం
- ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం నిర్వాకం
- ఏడు రోజుల పసిబిడ్డకు ఎక్స్‌పైరీ డేట్ ముగిసిన ఔషధాలతో బాధితులకు చికిత్స
- చికిత్స పేరుతో రూ. 1.05 లక్షలు వసూలు చేసి, చివరికి కాలం చెల్లిన మందులిస్తూ పట్టుబడ్డ వైనం
- ప్రశ్నిస్తే దబాయించిన వైద్యుడు
- ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత, పోలీసులకు ఫిర్యాదు
- నిబంధనల ఉల్లంఘనపై టీఎస్ఎంసీ గతంలోనే నోటీసులు ఇచ్చినా మారని తీరు
- జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల ఇష్టారాజ్యంపై వైద్యారోగ్య శాఖ మౌనంపై విమర్శలు..

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ఎక్స్‌పరీడేట్ మందుల(ఔషధాలు)తో చికిత్స చేసి నవజాత శిశువు ప్రాణాలతో చెలగాటం ఆడిన ఘటన మంచిర్యాల జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. వారం రోజుల క్రితం పుట్టిన ఓ నవజాత శిశువు ఆరోగ్యం బాగోలేక స్థానిక బెల్లంపల్లి చౌరస్తాలోని ఓ పిల్లల దవాఖానకు తీసుకొచ్చారు. గడిచిన ఏడు రోజులుగా చికిత్స అందిస్తూ రోజు రూ.15 వేల చొప్పున వసూలు చేశారు. అలా దాదాపు రూ.1.05 లక్షలు ఇప్పటికే వసూలు చేశారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి శిశువుకు వైద్యులు రాసిన మెడిసిన్‌ను చూసిన కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. ఎక్స్‌పరీ అయిపోయిన మెడిసిన్‌ను నవజాత శిశువుకు ఇచ్చేందుకు తీసుకొచ్చారని గమనించి డాక్టర్‌ను ప్రశ్నించారు. ఈ మందులు మారుస్తామని, మీ శిశువు పూర్తి ఆరోగ్యంగానే ఉన్నారని చెప్పారు. ఇంకా రూ.50 వేలు కట్టాల్సి ఉందని, అది చెల్లించి రేపు పేషెంట్‌ను తీసుకెళ్లాలని సూచించారు. కాలం చెల్లిన మందులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని, ఏదైనా సీరియసైతే ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించగా, ఉల్టా మాపైనే డాక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని బాధిత శిశువు బంధువులు వాపోయారు. ఏ మందులు ఇవ్వాలో మాకు తెలుసునని, ఎక్స్‌పరీ అయ్యాక కూడా ఈ మందులు ఇవ్వొచ్చంటూ దబాయించారన్నారు. దీంతో పోలీసులకు ఫోన్ చేసి, మీడియాకు సమాచారం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. విషయం తెలుసుకొని దవాఖానకు వెళ్లిన మీడియాను చాలా సేపు దవాఖాన నిర్వాహకులు లోపలికి అనుమతించకుండా, బాధితులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. చివరకు బాధితులు మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. దీనిపై సంబంధిత ఆసుపత్రి వైద్యుడు రఘువంశీని వివరణ కోరగా.. శిశువుకు సరైన వైద్యం అందించానన్నారు. ఎక్స్‌పరీ ఔషధాలు మెడికల్ ఏజెన్సీకి పంపించాల్సినవి ఉన్నాయన్నారు. రెండేళ్ల క్రితం ఎక్స్‌పరీ మందులు ఎందుకు దవాఖానలో ఉన్నాయి. అవి శిశువుకు ఇస్తే ఏం జరిగేది. ఎక్స్‌పరీ డేట్‌ను ఎందుకు మార్క్ చేసి పేషెంట్‌కు ఇచ్చారని ప్రశ్నించగా సమాధానం ఇవ్వడానికి ఆయన నిరాకరించారు. గతంలోనూ అర్హతలేని ఆర్ఎంపీలు, పీఎంపీలతో మెడికల్ క్యాంప్ నిర్వహించి, వారిని సత్కరించిన ఘటనలో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సదరు దవాఖాన యాజమాన్యానికి నోటీసులు ఇచ్చింది. మీ దవాఖానలో ఏ అర్హతలున్న వైద్యులు పని చేస్తున్నారు. డాక్టర్లుగా వాళ్లకు ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు సమర్పించాలని, అర్హతలేని వారి ఆధ్వర్యంలో ఎందుకు మెడికల్ క్యాంప్ నిర్వహించాల్సి వచ్చింది, ఆ క్యాంప్‌లో వారిని ఎందుకు సత్కరించాల్సి వచ్చింది, నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు వ్యవహరించాల్సి వచ్చిందో పది రోజుల్లోపు వివరణ ఇవ్వాలని టీఎస్ఎంసీ పేర్కొంది. ఇలా టీఎస్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, గతంలోనూ సదరు ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం స్థానికంగా చర్చనీయాశంగా మారింది. మంచిర్యాల జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. నవజాత శిశువుకు లక్షల రూపాయల వైద్యం ఎందుకు చేయాల్సి వచ్చిందని, కాలం చెల్లిన ఔషధాలు ఇచ్చి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఘటన వెలుగులోకి వచ్చాక కూడా చర్యలు తీసుకోకుండా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# ధరలకు రెక్కలు

**వంట నూనె లీటరుకు రూ.20 నుంచి రూ.30 వరకు పెంపు**

**పప్పులు కిలోకు రూ.10 నుంచి రూ.20 వరకు పెరుగుదల**

**జిల్లాలో సామాన్య ప్రజానీకంపై తీవ్ర ప్రభావం**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

వంటింట్లోని గ్యాస్ ధర అధికారికంగా ప్రభుత్వం పెంచినప్పటికీ అనధికారికంగా కొందరు వ్యాపారులు వంట నూనెలు, పప్పులు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు అమాంతంగా పెంచేశారు. మరికొన్నిచోట్ల స్టాక్ లేదంటూ కృత్రిమ కొరతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ధరల పెరుగుదలతో సామాన్యుడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. అయితే ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య నెలకొన్న యుద్ధ ప్రభావం నిత్యావసర సరుకులకు సంబంధించి ముడి సరుకు దిగుమతులు నిలిచి పోవడంతో ఈ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. కృత్రిమ కొరత లేకుండా ధరలను నియంత్రించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**వంటింటిపై ప్రభావం..**

ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధ ప్రభావం వంటిం టిపై ప డింది. వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగిపో యాయి. యుద్ధం కారణంగా దిగుమతులకు ఏర్పడిన ఆటంకాలతో ఆయిల్‌కు సంబంధించిన ముడి సరుకు నిలిచిపోయింది. ఇదే అదునుగా భావించిన కొన్ని ఆయిల్ కంపెనీలు, వ్యాపారులు, హోల్‌సేల్ నిర్వాహకులు ధరలను అమాంతంగా పెంచేశారు. వంటనూనె ధరలను లీటరుకు రూ.20నుంచి రూ.30వరకు పెంచినట్లు మార్కెట్ ధరలు చెబుతున్నాయి. సన్‌ఫ్లవర్ మొన్నటి వరకు ధర లీటరుకు రూ.145ఉండగా, ప్రస్తుతం మార్కెట్‌లో రూ.175వరకు ధర పెంచి విక్రయిస్తున్నారు. పల్లినూనె ధర రూ.160ఉండగా, ప్రస్తుతం రూ.175, పామాయిల్ నూనె రూ.125ఉండగా, రూ.135వరకు అమ్ముతున్నారు. యుద్ధం మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే వంటనూనె ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. యుద్ధం కారణంగా ధరలు ఆకాశన్నంటడంతో సామాన్యులపై తీవ్ర ప్రభావం కనబడుతోంది.

# రైల్వే పనుల్లో నెత్తురోడిన పెద్దవాగు




- అధికారుల పర్యవేక్షణ లోపమే శాపమా?
- తప్పిన పెను ప్రమాదం
- కాగజ్‌నగర్ మూడో లైన్ పనుల్లో జారిపడ్డ గాడర్లు
- ఐదుగురు కార్మికులకు గాయాలు
- రెండు గంటల పాటు గాడర్ల మధ్య ఇరుక్కుపోయిన బెంగాల్ కార్మికుడు రవి
- ఆక్సిజన్ అందిస్తూ కాపాడిన వైనం
- కార్మికులకు కనీస భద్రతా పరికరాలు
- అడుగడుగునా పర్యవేక్షణ కరువు..
- భద్రతా ప్రమాణాలు పాటించకుండానే పనులు..

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

కాజిపేట వరకు రైల్వే మూడో లైన్ పనుల్లో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగుపై చేపడుతున్న నూతన బ్రిడ్జి వద్ద బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. రైల్వే అధికారుల పర్య వేక్షణ లోపంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాక్స్ బ్రిడ్జిని ఏర్పాటు చేసే క్రమంలో గాడర్లు జరిగి పశ్చిమబెంగాల్‌కు చెందిన రవితో పాటు రాజీవ్, అనుజ్, కన్నయ్య, ముస్తాఫా గాయపడ్డారు. రవి మాత్రం గాడర్ల మధ్యలో ఇరుక్కుని బయటకు రాలేకపోవడంతో తోటి కార్మికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. రవి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆయనకు ధైర్యం చెబుతూ సిలిండర్‌తో ఆక్సిజన్ అందించారు. సుమారు రెండు గంటలపాటు శ్రమించి గాడర్లను కట్ చేసి క్షతగాత్రుడిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. ఆసిఫాబాద్ రోడ్- సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నంబర్ 208/23/13 వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పనులు చేపట్టే క్రమంలో కార్మికులకు హెల్మెట్, సెఫ్టీ బెల్ట్, జాకెట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ పని ప్రదేశంలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, సరైన రక్షణ పరికరాలు అందించకపోవడంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన రైల్వే వంతెన ప్రమాదానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులను బుధవారం పట్టణంలోని ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో పని చేయించడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు. క్షత గాత్రులకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో చర్యలు తీసుకోక పోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈ నెల 14వ తేదీన పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, 9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరుగుతుందని, 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తుల నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు, హాజరై విజయవంతం చేయాలన్నారు.




# మర్రిచెట్టు సాక్షిగా.. అమర పోరాటం

■ తెల్లదొరల గుండెల్లో నిద్రపోయిన ఆదివాసీ పులి 'రాంజీ గోండు' ■ వెయ్యి ఉరుల మర్రి చెట్టు సాక్షిగా రగిలిన విప్లవ జ్వాల ■ నేడు రాంజీ గోండు 166వ వర్ధంతి

**ఆదిలాబాద్ అడవి తల్లి గర్భాన పుట్టిన ఒక అగ్నికణం.. బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన విప్లవ కిరణం.. ఆయనే రాంజీ గోండు. భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ జ్వాలలు ఉత్తర భారతం నుండి దక్కన్ పీఠభూమికి పాకిన వేళ, నిర్మల్ గడ్డపై పోరాట శంఖం పూరించిన ధీరుడు. వెయ్యి మంది వనవాసీ వీరులను ఏకం చేసి, అటు నైజాం నిరంకుశత్వాన్ని, ఇటు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఏకకాలంలో ఎదిరించిన చరిత్ర ఈ వీరుడిది. చరిత్రకారులు విస్మరించినా, నిర్మల్ పట్టణ శివారులోని 'వెయ్యి ఊడల మర్రి' నేటికీ ఆ వీరుల రక్తతర్పణానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. నేడు ఆ మహనీయుని 166వ వర్ధంతి సందర్భంగా త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

సహ్యాద్రి పర్వత శ్రేణుల నడుమ కోటబురుజులతో... 13 గొలుసుకట్టు చెరువులతో... పచ్చని అడవులతో అలరాలే ప్రాంతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణం... ఇప్పుడు ఆ పట్టణం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కొయ్య బొమ్మల నిలయం కూడా.... కేవలం కోట బురుజులు, కొయ్యబొమ్మలే కాదు భారత స్వతంత్రం సంగ్రామ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించ బడ్డ ప్రథమ స్వాతం త్ర్య సంగ్రామంలో పాల్గొని వేయి మంది వనవాసీ వీరులను అందించిన ఆ వనవాసీ వీరుల నాయకుడే ఆ రాంజీ గోండు. ప్రత్యక్ష సాక్షి వేయి ఊడల మర్రి. వందల ఏళ్ళ కిందటే ఇక్కడి బిడ్డలకు పోరా ట పాఠాలు నేర్పిన వీరుడు రాంజీ గోండు 1857లో ఉత్తర భారతంలో ప్రారంభమైన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఈ నేలలో నడిపించిన గోండు వీరుడే మన రాంజీ గోం డు. ఈ వీరుని నాయకత్వంలోనే ఏకకాలంలో అటు ఆంగ్లేయులు, ఇటు నైజాం పాలకులతో పోరాటం కొనసాగింది. చెల్లాచెదురుగా చెట్టుకొకరు పుట్టకొకరుగా ఉన్న ఈ పూర్వ ఆదిలా బాదు ప్రాంత వనవాసులందరినీ ఏకం చేసి, బ్రిటిష్ కలెక్టరు నివాసప్రాంతమైన నిర్మల్ ను తన యుద్ధ భూమిగా ఎంచుకున్న ధీరుడు రాంజీ గోండు. ఈ వీరుని నేతృత్వంలో పని చేసిన వనవీరులను రోహిల్లాలు అంటారు. ఈ రోహిల్లాల పోరాటానికి మన చరిత్రకారులకు స్థానం కల్పించలేదు. మధ్య భారతంలోని మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసించే అనేక మంది గిరిజన తెగల సమూహాల్లో గోం డ్వానా రాజ్యం బ్రిటిష్ పాలకుల రాక పూర్వ మే ఏర్పడి ఉన్నది. గోండుల పాలన క్రీ.శ 1240 వరకు సుమారు 5 శతాబ్దాల పాటు కొనసాగింది. 9 మంది గోండు రాజులలో చివరివాడైన నీల్కంఠ్షా (క్రీ.శ 1735- 49)ని మరాఠీలు బంధించి చంద్రాపూర్‌ను ఆక్రమించుకున్నారు. దీంతో గోండ్వానా ప్రాం తం మరాఠీల ఆధీనమైనా, వారు బ్రిటిష్ వారి కి తలొగ్గి గోండ్వానాను తెల్లదొరలకు అప్పగించారు. గోండుల పాలన అంతమై, ఆంగ్లేయు ల, నైజాం పాలన ఆరంభమైంది. వీరి పీడనకు వ్యతిరేకంగా గిరిజనుల తిరుగుబాటు మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలోని రాంజీగోండు 1860 ప్రాంతంలో నాటి జనగాం (ఆసిఫాబా ద్) కేంద్రంగా చేసుకుని బ్రిటిష్ సైన్యాలను ధీటుగా ఎదుర్కొన్న తొలి గిరిజన పోరాట యోధుడు. బ్రిటిష్ సైన్యంతో ఎదురొడ్డిన ఝా న్సీ లక్ష్మీబాయి వీరమరణం పొందిన తర్వాత నానా సాహెబ్, తాంతియాతోపే, రావు సాహె బ్లు తమ బలగాలతో విడిపోయారు. తాంతి యా అనుచరులైన రోహిల్లా సిపాయిలు పెద్ద సంఖ్యలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, బీద ర్, పర్భనీ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశించారు. వీరు అజంతా, బస్మ త్, లాథూర్, మఖ్తల్, నిర్మల్ లను పోరాట కేంద్రాలుగా ఎంచుకున్నారు. వీరి నేతగా ప్రకటించుకున్న రంగారావు నిజాం ప్రభుత్వాన్ని పడగొట్టి, బ్రిటిష్ వాళ్లను తరిమేయాలని పోరాటానికి పూనుకున్నాడు. సైనిక బలగాల శిక్షణలో ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసే క్రమంలో బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డాడు. యావజ్జీవ శిక్ష అనుభవిస్తూ అండమాన్ జైలులో 1860లో మరణించాడు. దీంతో రాంజీ గోండు నేతృత్వంలో పోరాటం తీవ్రమైంది. రోహిల్లాల పోరాటం ప్రధానంగా ఆసిఫాబాద్ తాలూకా నిర్మల్ కేంద్రంగా జరిగింది. అది ప్రధానంగా గోండులు, కోలాము, కోయ తెగల గిరిజనుల ప్రాంతం. రాంజీ గోండ్ సారథ్యంలో తిరుగుబాటు ఉధృతంగా మారింది. ఈ తిరుగుబాటు తుది కీలక ఘట్టం 1860 మార్చి, ఏప్రిల్‌లో జరిగింది. ఆదిలాబాద్ ఏజె న్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్లకల్లోలంగా మారాయి. రాంజీ గోండు నాయక త్వంలో వెయ్యి మంది రోహిల్లాలు, గోండులు కలసి నిర్మల్ సమీపంలోని కొండలను కేం ద్రంగా చేసుకుని బ్రిటిష్ పాలకులను ముప్పుతిప్పలు పట్టారు. నిర్మల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిజాం బలగాలు వారిపై దాడులు చేశాయి. ఆధునిక ఆయుధాల ముందు, బ్రిటిషు వారి కుటిల యుక్తుల ముందు ఆదివాసులు నిలవలేకపోయారు. కడదాకా పోరాడిన రాంజీగోం డుతో సహా వెయ్యి మందిని పట్టుకుని నిర్మల్ ఎల్లపెల్లి మార్గంలో ఉన్న మర్రి చెట్టుకు 1860 ఏప్రిల్ 9న ఉరితీశారు. ఆ మర్రి చెట్టే వెయ్యి ఉరుల మర్రిచెట్టుగా ప్రసిద్ధి చెందింది. ఇలాం టి ఘటనలు దేశ చరిత్రలో జరిగిన దాఖలాలు లేవు. ఒకేసారి ఒకే చెట్టుకు వెయ్యి మందిని ఉరితీసిన ఘటన చరిత్ర పుటల్లో లేకపోవడం గమనార్హం. కానీ మాతృభూమి కోసం చిరునవ్వులతో ఉరికొయ్యల ముద్దాడిన ఆవీరుల స్ఫూర్తి తర్వాతి తరం స్వతంత్ర యోధులకు ప్రేరణగా నిలచింది. తెల్లదొరల దురాగతాలకు చిహ్నంగా నిలిచిన ఆ మర్రిచెట్టు తర్వాతి కాలంలో అంటే 1995లో వచ్చిన పెద్ద వడగళ్ల వానకు నేలకు ఒరిగింది. ఆతర్వాత అప్పటి బీజేపీ నాయకు లు సీ.హెచ్. విద్యాసాగర్‌రావు నేతృత్వంలో అదే ప్రదేశంలో మర్రి మొక్క నాటితే కొందరు ముస్లిం దురాక్రమణదారులు ఈ స్థలం మాది అంటూ మర్రి



మొక్కను తొలగించారు. ఆ స్థలానికి దగ్గరలోనే రోడ్డుపై తర్వాత కాలంలో ఒక స్థూపం పెట్టారు. అదే విధంగా నిర్మల్ పట్టణంలో గొలుసుల దార్వాజ ప్రాంతంలో ఆమహనీయుని విగ్రహం పెట్టారు. కానీ ఆ విగ్రహం ప్రాంతం మందుబాబుల నిలయం గా... చెత్త చెదారంతొ ఆమహనీయుని అవమానించెలా ఉంది.. రాంజీ గోండ్ నాయక త్వంలో సాగిన వీరోచిత పోరాటాన్ని చరిత్రకారులు నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ పోరాట మూలాలను వెతుక్కుంటూ తనదైన చరిత్రను పునర్నిర్మించుకుంటున్న తరుణంలో రాంజీ చరిత్రను వెలుగులోకి తేవాలి. రాంజీ పోరాటాన్ని, త్యాగాల్ని భావితరాలకు అందించాలి.





# వైద్య సేవల్లో అలసత్వం వద్దు

- అధికారులకు కలెక్టర్ సీరియస్ వార్నింగ్
- జిల్లా ఆసుపత్రి, బస్తీ దవాఖానాల్లో ఆకస్మిక తనిఖీ
- నిర్మాణ మ్యాపుల పరిశీలన..
- ఫైర్ సేఫ్టీ, ఐసీయూ విభాగాలపై ఆరా
- సేవా దృక్పథంతో మెరుగైన చికిత్స అందించాలి

**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం సమీపంలోని యుడిఐడి కేంద్రం, డ్రగ్స్ డిఅడిక్షన్ సెంటర్‌లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్‌ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ పాల్గొన్నారు.

# క్రీడల్లో మెరిసిన ఉట్నూర్ విద్యార్థులు.. ఎమ్మెల్యే ప్రోత్సాహం



**ఉట్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర క్రీడా పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రికెట్ కిట్స్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. ఇటీవలే జరిగిన సీఎం క్రీడా కప్ పోటీల్లో విజేతలుగా నిలిచి సీఎం రేవంత్ రెడ్డితో కప్ అందుకున్న ఉట్నూర్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో సరదాగా క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభచాటి రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరు నిలబెట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరికలు..**

జన్నారం మండలం టీజీ పల్లికి చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ ఆధ్వర్యంలో క్యాంపు ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజాప్రభుత్వానికి ఆకర్షితులై, అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులదన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల, మత, బేధాలు లేకుండా ప్రతి ఒక్కరితో కలిసి సమాజంలో ప్రజల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెరికా సంఘ మండల అధ్యక్షులు కనగంటి శివలింగు, టీజీ పల్లి ఉపసర్పంచ్ మేర విలాస్, వార్డ్ సభ్యులు కోడియేసు, సురవ్వ, మౌనిక, రమేష్, లింగన్న, కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య, రవి, దూట రాజేశ్వర్, కోడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలో సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. కడెం, దస్తురాబాద్ పెంబి తదితర మండలాల్లో నీటి ఎద్దడి తలెత్తే గ్రామాలను ముందుగా గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.



# జెడ్పీ సీఈవోగా బి.రవి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జెడ్పీ నూతన సీఈవోగా బి.రవి నియామకమయ్యారు. హన్మకొండ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్న ఈయనకు ప్రభుత్వం పదోన్నతి కల్పించి జిల్లాకు బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జిల్లాలో రెగ్యులర్ సీఈవోగా పనిచేసిన జి.జితేందర్ రెడ్డిని ఆయిల్ ఫెడ్ ఎండీగా ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో రెగ్యులర్ సీఈవోను నియ మించకపోవడంతో డీఆర్డీవో రాథోడ్ రవీందర్‌కు ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించారు. ఏడు నెలల తర్వాత ఎట్టకేలకు జడ్పీకి రెగ్యులర్ సీఈవో రానున్నారు.

# బెజ్జూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**బెజ్జూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బెజ్జూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి, వైద్య సేవల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, తహశీల్ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలను పరిశీలించారు. పాఠశాలల్లోని రికార్డులను తనిఖీ చేసి, విద్యార్థుల వసతుల పై ఆరా తీశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని కూడా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తహశీల్ కార్యాలయంలో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ రామ్మోహన్ రావుకు ఆదేశించారు. మండల సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో బి.ఎస్. ప్రవీణ్ కుమార్, కార్యదర్శి వైకుంఠం, స్థానిక సర్పంచ్ సరోజ, ఉపసర్పంచ్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY